కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 17, జూలై 2025 16 పేజీలు




2వ పేజీలో...

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

గత పాలకులు నిరక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను పునరుద్ధరించాం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి నియోజక వర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లు పాల్గొన్నారు.

## మహిళల ఆదాయం పెంచేందుకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నాం

మహిళా సంఘాలకు రూ.26వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు




2వ పేజీలో...



# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. మందులు అందుబాటులో ఉంచాలి.. కలెక్టర్ పమేలా సత్పతి

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను మరింత వేగవంతం చేయాలని, దానితో పాటు ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆయు ష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించారు.

2వ పేజీలో...

ఆసుపత్రులలోని అన్ని విభాగాలు వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్, లేబర్ రూంతో పాటు ఆసుపత్రిలో ఉన్న పేషంట్ల పడకల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్యం గురించి, ఇతరత్ర సౌకర్యాల గురించి కలెక్టర్ పమేలా సత్పతి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పలు ఆసుపత్రుల మెడికల్ ఆఫీసర్లతో వైద్యులకు ఆరగంటపాటు నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికి ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు విధిగా నిర్వహించాలని ఏ ఒక్కరిని మిస్ అవ్వకుండా చూడాలన్నారు.
















# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

గత పాలకులు నిరక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను పునరుద్ధరించాం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి నియోజక వర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దాసరి అనసూయ (సీతక్క), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర సెర్ఫ్ సిఈఓ డి.దివ్య, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ ఎక్కడికైనా ఉచితంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. గత పాలకుల హయాంలో నిరక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 670 కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందిస్తామని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమాకు 3 వేల కోట్ల అందించామని అన్నారు. గతంలో అందించిన మంచి కార్యక్రమాలను రెట్టింపు సహాయం ప్రస్తుతం అందిస్తున్నామని అన్నారు. పామాయిల్ పంట పెద్దపెల్లి జిల్లాలో విస్తారంగా పండిరచాలని, ఎకరానికి నాలుగు సంవత్సరాలలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో ఆదాయం లభిస్తుందని, పామాయిల్ పంటకు మార్కెట్ సమస్య, కోతుల బెడద, కార్మికుల సమస్య ఉండదని అన్నారు. 25 వేల వరకు పామాయిల్ పంటకు ధర లభించేలా కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లిలో తిరుమాలయ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## మహిళల ఆదాయం పెంచేందుకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నాం

మహిళా సంఘాలకు రూ.26వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు

మంథని, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు.. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మహిళల ఆదాయం పెంచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసికి అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పెద్దపల్లిలో బుధవారం మహిళా ఇందిరా శక్తి సంబురాల్లో మంత్రి మాట్లాడారు. మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంతోపాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మంథని, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళల ద్వారా రైతులు పండిరచిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేశామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీహబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.




## హామీల అమలులో కాంగ్రెస్ ఘోరంగా విఫలం

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో మహిళలను మోసం చేస్తుందని, హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ, ప్రజలు, రైతుల కష్టాల గురించి ముగ్గురు మంత్రులు మాట్లాడకపోవడం, కేవలం సంబరాలకే పరిమిత కావడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500, వృద్ధులకు ఇస్తామన్న రూ.4వేల పెన్షను, 200యూనిట్ల కరెంటు, ఉచితబస్సు, తులం బంగారం, వంటి హామీలు సరిగా అమలు కావడం లేదని వారు విమర్శించారు. అధికారంలోకి వస్తే రుణాలు మాఫీ చేస్తామని బింకాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే దాసరి అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తుండటంతో రైతుభరోసా ప్రకటించిన ముఖ్యమంత్రి మిగతా రెండుపంటల రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాలు లేక రైతులు ఆకాశం వైపు ధీనంగా చూస్తున్నారని కాళేశ్వరం పంపుల ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. కేసిఆర్ మీద కోపంతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని హితవు పలికారు. రైతుల ఓపిక నశిస్తే తెలంగాణ అట్టుడికిపోతదని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో కార్యకర్తలను ఆపలేరు...మంత్రుల పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేయడం పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు గాడితప్పాయని, హత్యలు, హత్యాయత్నాలు, దొంగతనాలతో వర్ధిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వంగల తిరుపతిరెడ్డి, పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, పెద్ది వెంకటేష్, కొండయ్య రాజా, ఆర్నకొండ రాజు, ఫహీం, సలావుద్దీన్, ఆరేపల్లి సరేష్, ఉప్పు శివకుమార్, కొమురయ్య, దరుగుల రవి, తంగళ్ళపల్లి కుమార్, ఇబ్రహీం, ఆడెపు రాజు, సుధాటి కరుణాకర్, తూముల శ్రీనివాస్, బోయిని మనోజ్, కిరణ్, దిలీప్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో.. మందులు అందుబాటులో ఉంచాలి..

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే.. చర్యలు తప్పవు.. కలెక్టర్ పమేలా సత్పతి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను మరింత వేగవంతం చేయాలని, దానితో పాటు ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్‌లు పూర్తిచేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రులలోని అన్ని విభాగాలు వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్, లేబర్ రూంతో పాటు ఆసుపత్రిలో ఉన్న పేషంట్ల పడకల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్యం గురించి, ఇతరత్ర సౌకర్యాల గురించి కలెక్టర్ పమేలా సత్పతి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పలు ఆసుపత్రుల మెడికల్ ఆఫీసర్లతో వైద్యులకు ఆరగంటపాటు నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికి ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు విధిగా నిర్వహించాలని ఏ ఒక్కరిని మిస్ అవ్వకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని, అత్యధిక శాతం సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు శాస్త్రీయ పరమైన ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం గడువు కంటే ముందే ఆసుపత్రిలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతినెల ఆసుపత్రుల్లో ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీ నెలవారి రిపోర్టులను సిద్ధంచేసి పంపాలని కలెక్టర్ ఆధేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది మానవీయ కోణంలో వ్యవహరించాలని వారికి చిరునవ్వుతో సేవలందించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా బిపి, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికి ప్రైవేట్ షాపుల్లో పేషంట్లు కొనుగోలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. మందులు ఉచితంగా పంపిణీ చేసే విషయంలో ప్రజల్లో చక్కటి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచిత మందులు తీసుకునేలా వారిని చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13సంవత్సరాలు నిండిన మహిళలు బాలికలు మహిళలందరికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బిపి, షుగర్, థైరయిడ్ వంటి మందులను ఎప్పటికప్పుడు అందించాలని ఆమె అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా సకాలంలో వారికి అందేవిధంగా చూడాలన్నారు. ఆసుపత్రిలో అర్ధమయ్యే విధంగా బోర్డులు ప్రదర్శించాలని సూచించారు. టిబి (క్షయ) వ్యాధి నివారణకు విలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలని ఆమె డాక్టర్లను ఆధేశించారు. ఉయాలను అందరికి కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా మహిళలకు కాల్షియం, ఐరన్, మల్టివిటమిన్, విటమిన్ సి మందులను విధిగా పంపిణీ చేయాలన్నారు. ఆసుపత్రిలో కావల్సిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తాము తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రైవేట్ అంబులెన్స్‌లు ఆసుపత్రికి దూరంగా నిలపాలని సిబ్బందిని ఆధేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు, జిల్లా వైద్యధికారి వెంకటరమణ, సూపరిండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనలతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వర్లు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మహిళా సంఘాలకు నాణ్యమైన చీరలు అందించాలి
మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.56.50కోట్లు
శ్రీనిధి సంఘాలకు రూ.11.75కోట్లు మంజూరు
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలో బుధవారం జరిగిన మహిళా ఇందిరా శక్తి సంబురాల్లో ఆయన మాట్లాడారు. వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. 32 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 41 లక్షల 69 వేల 873 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు నాణ్యమైన చీరలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మహిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు మహిళా సంఘాలతో బ్యాంకు లింకేజీ కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి ఎలిగేడు, జూలపల్లి,



ఓదెల , సుల్తానాబాద్ మండల సమాఖ్యల ద్వారా ఆర్టీసీ సంస్థకు ఏర్పాటు చేసిన అద్దె బస్సుల మొదటి నెల ఆదాయం 3 లక్షల 47 వేల 340 రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలే నేరుగా నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ 10 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణు, జే.అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జడ్పి సిఈఓ నరేందర్, డిఆర్డిఓ ఎం.కాళిందిని, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఎపిఎంలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండి, డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణిలోని అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్లతో సిఅండ్ఎండి ఎన్.బలరాం, డైరెక్టర్ (పా) గౌతం పొట్రూ సింగరేణి భవన్, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించారు. పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయకపోతే ఉపేక్షించేది లేదని, విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయంపై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు, ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని చెప్పారు. ఈ సమీక్షలో సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వివిధ విభాగాల జిఎంలు కవితా నాయుడు, నికోలస్, జివి.కిరణ్, ఎజిఎం మురళీధర్ రావు, ఇతర అధికారులు జి.రాజేంద్ర ప్రసాద్, కె.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు తదితరులున్నారు.

## పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

◆ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎరవెల్లి ముత్యం రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త

పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ ధర్మారం మండల అధ్యక్షులు ఆకుల రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ముత్యం రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులలో మార్పు రావాలంటే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడానికి మా యూనియన్తో పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులతో చర్చలు జరిపించి, సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.ఖాజా, తిట్ల శ్రీనివాస్, రామచందర్, జంగాపల్లి నరేష్, పైడిపల్లి నాగరాజు, శంకర్, కనకయ్య, నరేష్ తదితరులున్నారు.

## ఓదెలలో బిఆర్ఎస్, బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

ఓదెల ప్రభాతవార్త



తెలంగాణ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చేస్తున్న మంత్రుల పర్యటన సందర్భంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బిఆర్ఎస్ బిజెపి నాయకులను ఎస్సై దీకొండ రమేష్ ముందస్తుగా అరెస్టు చేసినారు ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ చివరి ఆయకట్టు వరకు రైతులకు కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ స్టార్ట్ చేసి వెంటనే నీటిని విడుదల చేయాలి అని నేటి మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయం అక్రమ అరెస్ట్ చేసి పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు రైతులకు నీరు అందించని చేతగాని ప్రభుత్వం,అక్రమ అరెస్టుల తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వెంటనే నీటిని విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు అరెస్ట్ అయిన వారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి,యువత మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,పొత్కపల్లి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి,నాయకులు రెడ్డి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కె సతీష్ , ఐరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శనివేన మొండయ్య, కొలనూర్ మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ ,చర్లపల్లి సురేష్ గౌడ్ ,మద్దెల శ్రీనివాస్, గడ్డం అజయ్, బినవేని పరుశురాం,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఐలు మల్లేష్ సంస్మరణ సభ.

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత ఐలు మల్లేష్ సంస్మరణ సభను వారి స్వగృహం ఓదెలలో కుటుంబ సభ్యులతో కలిసి సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు అతిథులుగా వచ్చిన రిటైర్డ్ ఎంఈఓ బొంగోని లింగమూర్తి, మాజీ ఎంపిటిసిలు బోడకుంటి శంకరయ్య,బోడకుంటి లక్ష్మి చిన్నస్వామి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత భార్య రాధిక, తల్లి భాగ్యలక్ష్మి, కుమారులు నిశాంత్,సుశాంత్ కుమార్తె సహస్ర లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఐలు స్వామి క్యాతం మల్లేశం, తదితరులు పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించారు వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రచార కార్యదర్శి వాసు నూక రమేష్ సార్ అభినందించారు

# నేరాలు-దారుణాలు

## రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణం నుండి తెల్లవారు జామున అక్రమంగా ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో బొమ్మన గ్రామం కథలాపూర్ మండలం, సంగెం గ్రామం కోరుట్ల మండలం నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను కోరుట్ల పోలీస్, రెవెన్యూ ఆర్ఐ ఎండి అమర్ సమ్మద్ ఆధ్వర్యంలో స్థానిక పెద్ద గుండు సమీపంలో వాహన తనిఖీ నిర్వహించి,అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆర్ ఐ ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్, ఓనర్ లైన్ ఎస్కో వాజర్, ధారంగుల వీరన్న ల పై, డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రానికి చెందిన మారం రాజిరెడ్డి (57) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాజిరెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, తన కొడుకు మారం రమేష్ రెడ్డి గత సంవత్సరం ఆత్మహత్య చేసుకున్నాడని, కొడుకు మరణంతో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించాడని తెలిపారు. అతన్ని కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం పరిస్థితి విషమించి మృతి చెందాడని తెలిపారు. మృతుని భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాల పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు జాబితాపూర్ పోరండ్ల హనుమాజీపేట గుల్లపేట ధర్మారం తాటిపల్లి లో బుధవారం రోజున ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచనల మేరకు అధికారుల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు పత్రాలు అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## స్వచ్ఛ సర్వేక్షన్లో పారుపల్లి ఎంపిక

ముత్తారం, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్లో భాగంగా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామాన్ని ఎంపికయ్యింది. ఇందులో భాగంగా కేంద్ర సర్వే బృందం పారుపల్లి గ్రామంలో పర్యటించింది. 10 వ్యక్తిగత మరుగుదొడ్లను పర్యవేక్షించారు. సెగ్రిగేషన్ షెడ్, ప్లాంట్స్, పాఠశాల పరిసరాలు, గ్రామ పంచాయతీ పరిశుభ్రతను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ కార్యాలయం అధికారి రాఘవులు, రేణుక, ఎంపిడిఓ సురేష్, సెంట్రల్ టీం సభ్యులు కొంగ జయంత్, తుమ్మ ప్రసాద్, ఎపిఎం పద్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణ..
## ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యం...

ఉద్యోగుల అవగాహన సమావేశంలో
విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ సుదర్శనం



**కోరుట్ల, ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా మెరుగైన విద్యుత్ అందించేలా పునరంకితమై పని చేద్దామని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో పర్యటించి, విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సుదర్శనం 132/33కేవీ, 33/11కెవి కథలాపూర్ సబ్ స్టేషన్ లను సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న సిరికొండ సబ్ స్టేషన్ పనులను సమీకించి త్వరితగతిన పనులు చేయాలని కాంట్రాక్ట్, అధికారులకు సూచించారు. కోరుట్ల లోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మూడు మండలాల విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిరక్ష్యంగ్ల చేస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఇ మధుసూదన్, డిఇ టెక్నికల్ జిల్లా సేఫ్టీ ఆఫీసర్ గంగారాం , ఏడీఇ రఘుపతి , ఏఏఓ భూమయ్య, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఏఈ లు, సబ్ ఇంజనీర్లు , ఓ!!ఏం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ లో పనిచేస్తున్న డ్రైవర్ల పైన అధికార వేధింపులు ఆపాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కోరుట్ల మున్సిపాలిటీ కమిషనర్ జి.రవీందర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు జి. తిరుపతి నాయక్ (సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు), ఎంఏ.చౌదరి, సీఐటీయూ జిల్లా కో!! కన్వీనర్ మాట్లాడుతూ జిఓ నెంబర్. 60,63 ,2021 సంవత్సరం ప్రకారము డ్రైవర్లకు జీతం రూ. 19వేల 500 ఇవ్వాలని, కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైవర్లకు కనీసం వేతనము రూ.15వేల 600 వందలు ఇస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్లకు జీవో ప్రకారం ఇస్తున్నారన్నారు. కోరుట్లలో 55 మంది మున్సిపల్ డ్రైవర్గ పనిచేస్తున్నారని, పారిశుధ్య కార్మికులకు ఇచ్చే జీతం డ్రైవర్లకు ఇస్తున్నారన్నారు. కేటగిరి ప్రకారమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త కమిషనర్ వచ్చినప్పుడు, వార్డులను డ్రైవర్లను, పారిశుద్ధ కార్మికులను మార్పు చేర్పులు చేయడం వలన సిబ్బంది ఇబ్బంది పడుతున్నారన్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలో లేని పని కోరుట్ల మున్సిపాలిటీలోని డ్రైవర్లతో పారిశుధ్య పని చేపిస్తున్నారన్నారు. డ్రైవర్లు అధికారుల దృష్టికి తీసుకుపోతే చేస్తే చేయండి లేకపోతే ఇంటికి వెళ్లిపోండి బెదిరిస్తున్నారు అని చెప్పారు.. కార్మిక సమస్యల పరిష్కరించకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు కుంచం శంకర్, సిపిఎం కన్వీనర్ యెల్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో బుధవారం వర్షాలు కురవాలని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం జరిపారు. వర్షాలు సక్రమంగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు కురవాలని ఆ దేవతలకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాసగోని కిరణ్, రావుల వెంకట్, మార్కెట్ డైరెక్టర్ పెరుమాళ్ళ బిక్షపతి, బాణాల కుమార్, బొల్లం చంద్రమౌళి, రావుల సురేందర్, ముప్పు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే డే కార్యక్రమ నిర్వహణ
## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

మున్సిపల్ కమిషనర్ రవీందర్




**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా నమస్తే డే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు, వేస్ట్ పిక్చర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగింది. పారిశుద్ధ కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు,(పర్సనల్ ప్రొటెక్టివ్ ఈక్వయిప్మెంట్స్ పై అవగాహన కల్పించారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ అందజేశారు. ఈ మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, వేస్ట్ పిక్చర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ , సానిటరీ జవాన్లు, పారిశుద్ధ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచనలతో కోరుట్ల మునిసిపాలిటీలోనీ స్వశక్తి మహిళా భవన్ లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా నిర్వహించారు. మెప్మా ఆర్పీలు, మహిళా సంఘల సభ్యులు తయారుచేసి నటువంటి తినుబండారాలు, ఇతర పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. పలు వార్డులలో తడి, పొడి, హానికార చెత్త, ప్లాస్టిక్




నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్ , సి.ఓ.లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మేడిపల్లి గ్రామ పంచాయతీ పనులకు నిధులు మంజూరు.

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గ్రామంలోని పంచాయతీ భవన నిర్మాణ మిగులు పనుల కోసం 10 లక్షల నిధులు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మిగిలిపోయిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మేడిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.




## కోరుట్ల వార్త



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :




గొర్తి ఈశ్వర్ ట్రస్ట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో జోగన్ పల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత విద్యా సంవత్సరం 202425 పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఏలేటి అక్షయ, పల్లికొండ నిఖిల్, ఎనుగందుల రశ్మిత, పాట్కూరి తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి లకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాత్కూరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో నాణ్యత ప్రమాణాలు ఉంటాయని, బడులను కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు ప్రైవేటు కాకుండా ప్రభుత్వ బడుల్లో చదివితే ఉత్తమమైన నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారన్నారు. సమాజానికి ,దేశానికి సేవ చేసి స్థాయిలో ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం, మాజీ ఎంపీటీసీ దూలూరు నరసింహులు, విద్యాభిమాని స్వామి రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉప్పల్ గ్రామపంచాయతీలో కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ భవనం ప్రారంభం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామైక్య సంఘం భవనం వద్ద స్వచ్ఛభారత్ మిషన్ నిధుల ద్వారా మంజూరు కాబడిన కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ భవనాన్ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ భవనం స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య, పారిశుధ్య సౌకర్యాలను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు మంద సుజాత, ఉప్పల్ గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు మమత, సలీమా, వివోఏలు లావణ్య, అపర్ణ, ఐకెపి సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్పూర్ పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ బుధవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ పి.హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలు పెరగాలని, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద అభ కార్డు జనరేట్ చేయాలని, దీర్ఘకాలిక వ్యాధులైన హైపర్ టెన్షన్, డయాబెటిస్ పేషెంట్లనులను గుర్తించి వారికి పరీక్షలు చేసి సకాలంలో చికిత్స అందాలని అన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇంటింటికి జ్వర పీడుతులను ఉంటే సర్వే చేయాలని చెప్పారు. సిబ్బంది పని వేళలు పాటించాలని చెప్పారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభం

బీర్ పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు, మండల అధికారులు, కార్యదర్శులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. మండలంలో అన్ని గ్రామాలలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్టు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. బీర్పూర్ మంగళ ధర్మారం గ్రామాలలో మండల పంచాయతీ అధికారి భీమేష్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముందుగా చెప్పినట్లుగానే మండలంలో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తా అని చెప్పి మంజూరు చేపించారని బుధవారం రోజు అదనగంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి మంజూరు అయినట్టు ఎమ్మెల్యే తెలిపారని అందులో నుండి మండలానికి అత్యధిక మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తారని ఆశిస్తున్నట్టు మండలానికి ఇంతపెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేసినటువంటి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి బీర్పూర్ మండల ప్రజల తరఫున కాంగ్రెస్ శ్రేణుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను పొందిన ఆనందంలో ఆయా గ్రామాల్లో



మహిళలు , కార్యకర్తలు స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో నారపాక రమేష్,మాజి ప్రజాప్రతినిధులు నల్ల మహిపాల్ రెడ్డి, అడేపు రవికుమార్, రిక్కల ప్రభాకర్,ఎడ్ల సుషిన్, ఎలగందుల అశోక్,బందెల రాజేశం,అజ్మీరా ప్రభాకర్, చుంచు నరేందర్,పర్వతం రమేష్,ఎనుమట్ల హరీష్, బద్ధి భీమన్న,బోడా సాగర్, నాయకులు రామకిస్టు గంగాధర్,జకినపెల్లి శ్రీనివాసరావు,చిర్నేని శ్రీనివాస్,దోసరపు శ్రీను, అడేపు రవి కుమార్,శీలం రమేష్,శీలం రవి,గాజర్ల రాంచందర్ గౌడ్,మ్యైద గాంగరాజం,సదాల అశోక్, సంకుటాల జలపతి,దండికే తిరుపతి,నూర వినోద్,చల్ల లక్ష్మణ్, పుర్కా రాంచందర్, బోడ నరేష్,గొడుగు కేశవులు,యశోద రమేష్, నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమ బాలుర హాస్టల్ తిరిగి ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం సమర్పించిన సామాజిక కార్యకర్త ఎలగుర్తి కిరణ్ కుమార్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గతంలో 100 సీట్ల పరిమితి గల ఎస్సీ ఎస్టీ బాలుర సంక్షేమ హాస్టల్ ఉండేదని పక్కా భవనం లేనందున ఇట్టి వసతి గృహాన్ని కొడిమ్యాల మండల కేంద్రం నుండి తొలగించి మల్యాల ఎస్సీ హాస్టల్ కు తరలించారని ఇట్టి బాలుర హాస్టల్ ను తిరిగి కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కొడిమ్యాల మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఎలగుర్తి కిరణ్ కుమార్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు బుధవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ హాస్టల్ ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉండేదని మండలంలోని అనేకమంది నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వచ్చి హాస్టల్లో ఉండి చదువుకునేవారని, ఎందరో విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకొని ప్రయోజకులయ్యారని అందులో నేను కూడా ఒక వ్యక్తిని అని కిరణ్ కుమార్ అన్నారు. ఈ హాస్టల్ కు సంబంధించి సమస్యను గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పటి సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ చెప్యాల గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి విచ్చేయగా అప్పటి మాజీ ఎంపీపీ మేనేని స్వర్ణలత రాజనర్సింగరావుల ఆధ్వర్యంలో మంత్రికి విన్నవించగా హాస్టల్ ఏర్పాటుకు సహకరించలేదని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మండల కేంద్రంలో హాస్టల్లో ఏర్పాటు చేసి కొడిమ్యాల మండల అభివృద్ధికి, దళిత బాలుర విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

## నిమ్మగూడెం గ్రామంలో పేరుకుపోయిన పారిశుద్ధం

మహాముత్తారం, జూలై 16, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో పేరుకపోయిన చెత్తను రోడ్డుపైన వేసి దానిని తొలగించకుండా ఉండడంవల్ల సీసీ రోడ్డుపై నడవాలంటే ముక్కు మూసుకుని నడవాల్సిన పరిస్థితి నెలకొంది. తద్వారా చుట్టుపక్క నివాసం ఉంటున్న ఇళ్లలోకి ఈగలు, దోమలు చేరి అనేక రోగాలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై గ్రామ అధికారికి తెలియపరిస్తే గ్రామపంచాయతీలో నిధులు లేక ట్రాక్టర్ల తాళాలు ఎంపీడీవో ఆఫీసులో ఉండడం వలన చెత్త డంపింగ్ చేయలేదని తెలియపరచడం జరిగిందని నిమ్మగూడెం ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్ కోరుతున్నారు.

## భేటీ బచావో.. బేటి పడావో

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు, నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల పాఠశాల లో ఉన్న పిల్లలికి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొ న్నారు. ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి, మరియు చదివించాలి అనే విషయాలు చెప్పడం జరిగింది, హక్కులు చట్టాల గురించి కూడా వివరించడం జరిగింది, మహిళ హక్కులు,రక్షణల గురించి,మరియు వారికి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని గురించి వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సునీత హెడ్ మాస్టర్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, సఖి కేంద్ర బృందం శారద ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థులు, పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 10వ వార్డు లింగంపేట్లో బుధవారం గంగపుత్ర సంఘ బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి భక్తులకు గంగపుత్ర కుల బాంధవులకు మహిళలకు ప్రాంత ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో తోపారపు రజనీకాంత్ , మాజీ కౌన్సిలర్ పద్మ సింగరావు, అరుముళ్ల కిరణ్, కండ్లపెల్లి రాజాం దేశావేని ధర్మయ్య, శంకర్,రమేష్,రాజిరెడ్డి, మైపాల, తిరుపతి , ధర్మయ్య, చింతకింది లచ్చన్న బండ శంకర్ మాజీ కౌన్సిలర్స్, గాజుల రాజేందర్, అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

**జగిత్యాల వార్త**

## ఘనంగా వీరమ్మ బోనాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరమ్మ బోనాల పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల గుండా మడేళేశ్వర స్వామి విగ్రహంతో మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం మహిళలు వీరమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

**◆ జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో వారి దుర్భర జీవితం అనుభవిస్తున్నమని వెంటనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు గడ్డం రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ఇచ్చే జీతాలతోనే పిల్లల చదువులు కుటుంబ అవసరాలు తదితర వాటికీ ఉపయోగించుకునే వారమని మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదురకొంటున్నామని బుధవారం రమేష్ విలేకరులకు తెలిపారు ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి వారం ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తుండగా బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు జీతాలు చెల్లించడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించామని రమేష్ తెలిపారు జీతాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీఓ అఫ్జల్ మియాకు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్ తో పాటు చంద్రశేఖర్ నాగరాజు గంగయ్య నరేష్ మంగ గణేష్ లున్నారు

## ఉపాధ్యాయ సద్దుబాటు ఉత్తర్వులను వెంటనే సవరించాలి

చందుర్తి,జూలై 16: ప్రభాతవార్త



అసంబద్ధమైన ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే సవరించాలని డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి అన్నా రు.బుధవారం డిటిఎఫ్ ఉపా ధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యాశాఖ సూపరిండెంట్ భూప తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జీవో 25 ఉత్తర్వులకు విరుద్ధంగా ఉపాధ్యా యుల సర్దు బాటు చేశారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు ప్రక్రియ జరగలేదని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ఉపాధ్యాయుల సర్దుబాటు సమంజసంగా జరపలేదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటులోని లోపాలను వెంటనే సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చక్రపాణి పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు

మెట్‌పల్లిఅర్బన్,ప్రభాతవార్త :

ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణ ప్రజలకు అండగా నిలుస్తున్నదని, ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 21 లక్షల 93 వేల విలువగల 42 చెక్కులను పట్టణంలోని ఆయన నివాసంలో సుజిత్ రావు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సుజిత్ రావు మాటాడుతూ..ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం,ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మెట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు యండి షాకీర్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



### రక్త పరీక్షా కేంద్రాలకు

## ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

◆ జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ అనుమతి లేకుండా రక్త పరీక్ష కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను, డయాగ్నస్టిక్(రక్త, మూత్ర పరీక్ష) సెంటర్ లను ఉప వైద్యాధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొందరు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు,అర్హత లేకుండా ల్యాబ్ టెక్నీషియన్లు రోగులకు రక్త పరీక్షలు చేస్తున్నారని,ఇటువంటి డయాగ్నొస్టిక్ సెంటర్ లను గుర్తించి,మూసివేయించడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు,డయాగ్నొస్టిక్ సెంటర్లు ప్రభుత్వ గుర్తింపు లేకుండా,అర్హత కలిగిన ల్యాబ్ టెక్నీషియన్లు లేకుండా పరీక్షలు చేస్తున్న వాటిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు.ఈతనిఖీలలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న సుజిత్ రావు

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



పట్టణంలోని మహాలక్ష్మి ్మ అమ్మవారిని,పోచమ్మ తల్లి ని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు బుధవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో సూభిక్షం గా వుండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,వెంకట గిరి,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,మజ్జు,సమీర్ సర్కార్,ఎట్టెం మల్లేష్,రెబ్బాస మల్లేష్,దామ రాజేష్,మొగిలి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల ఆధ్వర్యంలో గొళ్ళెండ్ల ఊరేగింపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణ గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో గొల్లెండ్లతో బుధవారం పట్టణంలో ఊరేగింపుగా వెళ్లి మహాలక్ష్మి ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈసందర్భంగా పట్టణ గంగపుత్ర సంఘ భవనం నుండి పోచమ్మ ఆలయం వద్ద పూజలు చేసి,పలు వీధులలో డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా మహాలక్ష్మి ్మ ఆలయం వరకు చేరుకున్నారు.తదనంతరం అమ్మవారికి బెల్లం అన్నం నైవేద్యం బోనంతో వెళ్లి,నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గొల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి బోనంతో నైవేద్యం సమర్పిస్తామని, సకాలంలో వర్షాలు కురిసి,పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుచుకుంటూ అమ్మవారి గంగపుత్రులు మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, గంగ పుత్ర సంఘాల అధ్యక్షులు మాన్కల చిన్నయ్య,ఆర్మూర్ నరేందర్, ఆర్మూర్ రాజేష్,పారిపెల్లి శంకర్,ఆర్మూర్ గంగారాం, మగ్గిడి సురేష్,వాల్గోట్ సాయిలు, పారేపల్లి కిషన్,మాన్కల పోచయ్య,తోప్నార రాజేందర్, ఆర్మూర్ పోచయ్య,దీటి దీపక్, సుంకెట విజయ్,పర్రే రతన్, గంగపుత్ర సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సంఘ భవన నిర్మాణానికి నిధుల మంజూరు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ఉపాధ్యాయ సంఘ భవనానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు నిధులు మంజూరు చేయించినట్లు,అలాగే పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినట్లు మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగంలు బుధవారం తెలిపారు.కాగా ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ.3 లక్షలు మంజూరు అయిన ప్రొసీడింగ్ పత్రాన్ని ఎంఈఓ కు అందచేశారు. ఈసందర్భంగా నిధుల మంజూరు కు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ తిరుపతి,వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,ఉపాధ్యాయులు సిహెచ్ వేణుగోపాల్,లింగారెడ్డి,శ్యామ్, యూత్ కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లక్ష ్మణ్,పుల్లూరి వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్, ఎలేష్,కట్కం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు

ముత్తారం, ప్రభాతవార్త.




ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామ సమీపాన గల ప్రధాన రహదారిపై కారు అదుపు తప్పింది. ఎపి 09 బివి 9001 నెంబర్ గల కారును రోడ్డుపై రివర్స్ తీస్తుండగా, అదుపు తప్పి వేగంగా పక్కనే ఉన్న కిరాణ షాపులోకి దూసుకెళ్లింది. ఇసుక క్వారీ సమీపంలో కిరాణ షాపు ఉండటంతో ఇసుక లోడింగ్‌కు వచ్చిన లారీ డ్రైవర్లు కిరాణ షాపు వద్ద చాలా మంది కూర్చున్నారు. ఇదే క్రమంలో అతి వేగంగా వచ్చిన కారు డ్రైవర్ అజాగ్రత్తగా నడపటంతో రివర్స్‌లో దూసుకెళ్లి కిరాణషాపు లోకి చొచ్చుకుపోయింది. దీంతో కిరాణ షాపు యాజమానికి చెందిన సామాగ్రి ధ్వంసం అయ్యింది. అంతేగాకుండా అక్కడే ఉన్న సుమారు 20 మంది లారీ డ్రైవర్లు అప్రమత్తమై పరుగులు పెట్టారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## వీధి కుక్కల నివారణకు చర్యలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో వీధి కుక్కల నివా రణకు చర్యలు తీసుకుంటు న్నామని మున్సిపల్ కమి షనర్ మోహన్ బుధవారం పేర్కొ న్నారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వతంత్ర ఎని మల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టడం జరుగుతుందని,పట్టణంలోని 19,24,26 వార్డులలో వీధి కుక్కలను పట్టుకోవడం జరిగిందని,మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో వీధి కుక్కలు పట్టడం జరుగుతుందని,వీధి కుక్కలను పట్టుకొని ఏబీసీ సెంటర్ కు తరలించి ఆపరేషన్ చేయించిన తర్వాత తిరిగి వదిలిపెడతామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ కార్యకర్తకు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిడికె 8ఎ గనిలో విధులు నిర్వహించి ఎఐటియుసికి ఫిట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించి, ఇటీవల పదవీ విరమణ పొందిన సిపిఐ సీనియర్ కార్యకర్త కర్క నారాయణ రెడ్డిని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ బుధవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను సన్మానిస్తున్నట్లు తెలిపారు.

## లో వోల్టేజీ పై రోడ్డెక్కిన రైతులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

లో వోల్టేజ్ తీవ్రతపై రైతులు రోడెక్కారు. అధికారుల తీరును నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో రైతులు బుధవారము ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించారు.లో వోల్టేజ్ తో విద్యుత్ మోటార్లు స్టార్టర్లు కాలిపోతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వైపు వర్షాలు కురియక ఆందోళనతో ఉండి మరోవైపు విద్యుత్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొని ఉండి తాము ఎలా సాగు చేసుకునేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన 18 గంటల విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, సెస్ పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పొలాలు దున్నుకునే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంటే



తాము ఎలా వ్యవసాయం చేసుకునేదని పలువురు రైతులు ప్రశ్నించారు. . ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సెస్ సిబ్బంది విద్యుత్ కొరత నివారణకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ఆందోళన విరమించారు. బిజెపి నాయకులు గంట అశోక్, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లు రైతులకు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం శ్రీ గాధ గ్రామంలో బుధవారము సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఐదుగురికి రూ.1,72,500 చెక్కులను ఆయా వారికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. చెక్కుల మంజూరు కి కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామానికి చెందిన బందెల రాజు, కల్వకుంట్ల లక్ష్మణరావు, గౌరినేని భగవంతరావు, గోపాలరావు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, పర్శ శ్రీనివాస్, స్వామి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు

*..తంగళ్ళపల్లి ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లెల్ల గ్రామానికి చెందిన పలువురు డబుల్ బెడ్రూం అర్హులతో ఎంపీడీవో కు బిఆర్ఎ స్ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ బాధితులు, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు సోయి తప్పి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి అడ్డు పడ్డోళ్లే నీతులు మాట్లాడం విడ్డూరంగా ఉందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాం.కేటీఆర్ చొరవతో అన్ని రకాల మౌలిక వసతులతో బ్రహ్మాండంగా ఇళ్లు నిర్మించాం.అప్పుడు ఇళ్ల మంజూరుకు అడ్డం పడిన ఇప్పటి కాంగ్రెస్ నాయకులు చిలక,పలుకులు పలకడం హాస్యాస్పదమని అన్నారు.డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం కాకుండా హైదరాబాద్ కు పోయి ధర్నాలు చేసింది మీరు కదా అని ప్రశ్నించారు.డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరు కోసం గ్రామ సభలు నిర్వహిస్తే అడ్డుపడ్డ సంగతి కాంగ్రెస్ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారని మండిపడ్డారు.సాతగాక పోతే చెప్పండి ఎమ్మెల్యే కేటీఆర్ కు చెప్పి మేమే పనులు చేపిస్తామని అన్నారు.మరోసారి అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య,మాజీ ఎంపీటీసీ చెన్నమనేని వెంకట్రావు,పబ్బతి విజేందర్ రెడ్డి.నర్రా సతీష్ రెడ్డి.అబ్బాడి అనిల్ రెడ్డి,తజోద్దీన్,గుండు ప్రేమ్ కుమార్,అఫ్రోజ్,కరీంఖాన్,నర్రా నరేందర్,చిరంజీవి, అమర్ రావ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.తిప్పాపురం తాజా మాజీ సర్పంచ్ దమ్మని లక్ష్మి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లు బొల్లవేని మంజుల రమేష్, ఉప సర్పంచ్ కోడిముంజ తిరుపతి లు గాలిపెల్లి మాజీ సర్పంచ్ అరుకుటి విజయలక్ష్మి మల్లేశం, న్యాత పోశయ్య, జవారిపేట మాజీ సర్పంచ్ పల్లె శ్రీలత రాజశేఖర్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం



రాజేందర్ రెడ్డి, మాజీ ప్యాక్స్ ఛైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,అధికార ప్రతినిధి పసుల వెంకటి,సీనియర్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మాజీ ఎంపిటిసి తీగల పుష్పలత,మామిడి రాజు బెజ్జంకి తిరుపతి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆటల పాఠశాలలో ఎంపికైన చిన్నారి

*ఇల్లంతకుంటప్రభాతవార్త:*



సిరికొండ గ్రామానికి చెందిన కె శాన్వి తెలంగాణ రాష్ట్ర ఆటల పాఠశాలలో సీటు సంపాదించినట్లు మండల విద్యాశాఖ అధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ బుధవారం పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి పాఠశాలలో ఎంపికైనందుకు చిన్నారికి అధికారి అభినందనలు తెలిపారు.విద్యార్థులు చిరంజీవి శాన్వికను ఆదర్శంగా తీసుకొని క్రీడలలో రాణించాలని కోరారు.శాన్వి ఎంపిక పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వేతనాలు చెల్లించాలని క్షేత్ర సహాయకుల వినతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

వేతనాలు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మండల క్షేత్ర సహాయకులు బుధవారము ఎంపీడీవో అనముల రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు మూడు నెలలుగా వేతనాలు అందక కుటుంబ పోషణ భారమవుతుందని వినతిపత్రంలో కోరారు. వేతనాలు అందక పాఠశాలలు ప్రారంభమై తమ పిల్లలకు స్కూల్ ఫీజులు నోటు పుస్తకాలు తదితర ఇప్పించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ పై వెళ్లడానికి కనీసము పెట్రోల్ డబ్బులు కూడా క్షేత్ర సహాయకుల వద్ద లేకుండా ఉన్నాయని, మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రతి సమావేశానికి తమ ఖర్చులతోనే రావాల్సి వస్తుందని వినతి పత్రంలో తెలిపారు. తక్షణం వేతనాలు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఎంపీడీవో కు సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపీఓ అరుణతోపాటు మండలానికి చెందిన వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ కు సన్మానం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మండలంలో గత కొంత కాలంగా ప్రజలకు ఎంపిడిఓగా తన సేవలు అందించి కల్మషం లేని మనస్సుతో తను పని చేసిన కొద్దిపాటి సమయంలోనే గ్రామ పంచాయతీ కార్మికులకు ఉపాధి హామీ పనుల సిబ్బందికి పార్టీలకు అతీతంగా నాయకులకు ప్రజాప్రతినిధులకు అధికార ప్రజాపాలన ప్రభుత్వ పనులలో చురుగ్గా పాల్గొని ఉన్నతధికారుల మన్నానాలు పొంది బదిలీ పై ముస్తాబాద్ మండలానికి వెళ్లిన ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ ను మండలం ఉపాధి హామీ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు కార్యక్రమంలో మండల ఉపాధి హామీ పనుల సిబ్బంది, ఎంపిడిఓ ఆఫీస్ సిబ్బంది, మండల జి పి కార్మిక యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు

## కొండమడుగులోప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీల

*బీబీనగర్, జూలై 16 (ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కోసం స్థలాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి బుధవారం పరిశీలించారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 573 లో 20 గుంటల స్థలాన్ని యూనిట్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, పిఆర్ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*ఆత్మకూరు(ఎం), జూన్ 16 (ప్రభాతవార్త:*

శారీరక, మానసిక వైకల్యం కలిగి చలన సంబంధమైన లోపంతో ఇబ్బంది పడేవారు ఫిజియోథెరపీ ద్వారా అవయవాల పనితీరును మెరుగు పరచుకునే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఐఈ.కో ఆర్డినేటర్ పి.లింగారెడ్డి అన్నారు. మండలంలోని భవిత కేంద్రంలో ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపు ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్, ఉపాధ్యాయులు అందిస్తున్న శిక్షణ ద్వారా చిన్నారుల్లో గుణాత్మక మార్పులు వస్తాయన్నారు. ప్రతి రోజు ఇంటి వద్ద కూడా చిన్నారులకు తల్లిదండ్రులు వ్యాయామం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ షేక్ జాని అఫ్జల్, మండల విద్యాధికారి కె.మహాదేవ రెడ్డి, ఫిజియోథెరపీ డా.శ్రీనివాస్, ఐఈఆర్పి సిహెచ్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య దరఖాస్తులను నెలాఖరు వరకు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులు ప్రజల నుంచి వచ్చిన భూ సమస్య దరఖాస్తులను నిబంధనల ప్రకారం నెలాఖరు వరకు పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూ భారతి దరఖాస్తుల పై లిఅదనపు కలెక్టర్ డి.వేణుతోలి కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి జ్యూలై చివరి నాటికి



పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లాలోని అందరూ తహసీల్దార్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ అద్దంకి, ప్రభుత్వ విప్ ఆది

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానాన్ని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ ఇన్చార్జి ఈవో రాధాబాయి స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని, వేములవాడ పట్టణాన్ని అని న్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి గత నవంబర్‌లో 1000 కోట్లతో వేములవాడ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయానికి 150 కోట్లు కేటాయించిందని తెలిపారు. గత ప్రభుత్వం రాజన్న ఆలయానికి ఏటా వంద కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిందని ఆరోపించారు. రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట గత ప్రభుత్వం రంగురంగు బ్రోచర్లలో మాత్రమే చూపెట్టారని, మేము క్షేత్ర స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధిలో అందరి సూచనలు, సలహాలతో ముందుకు పోతున్నామని తెలిపారు. శృంగేరి పీఠం వారి ఆలోచనకు అనుగుణంగా వారి అనుమతులతో త్వరలోనే భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. రాజన్న సన్నిదిలోకి వచ్చే భక్తులకు శ్రీఘ్రమైన దర్శనం కలిగేలా సకల ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

## ఘనంగా మడేలయ్య స్వామి బోనాల జాతర

### డప్పు చప్పులతో మహిళలు బోనాలతో భారీ ర్యాలీ

గోదావరిఖని, ప్రభాత వార్త:





రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీమడేలయ్య స్వామి బోనాల జాతరను ఎల్బీనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా అడ్డగుంటపల్లి పల్లి లోని ఆలయానికి చేరుకున్నారు.ఆలయంలో స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రజకులు స్వామివారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, "భవిష్యత్తులో మడేలయ్య స్వామి బోనాలను మరింత వైభవంగా, ఐక్యతతో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్, మామిడి పోషం,బొడ్డు పెల్లి రంజిత్, మామిడి రమేష్, గూడెపూ రామచందర్, మామిడి రాజయ్య, పూసాల రాజయ్య, కొత్తపెల్లి శంకర్, పున్నం సారయ్య,మామిడి కుమార్, మామిడి మహేందర్, మామిడి అశోక్, మామిడి రమేష్, పూసాల శ్రీనివాస్, పూసాల శీను,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక లోడింగ్ జాప్యంతో అరిగోస పడుతున్నాం...

- ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్ల ధర్నా
- అధికారులు పట్టించుకోవడం లేదని రోడ్డుపై బైఠాయింపు

ముత్తారం, ప్రభాతవార్త.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల బ్లాక్ 2 ఇసుక క్వారీ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి శివారు సందరెల్లి వద్ద నిర్వహిస్తున్న ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్లు బుధవారం ధర్నాకు దిగారు. గత వారం రోజులుగా పడిగాపులు కాస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక క్వారీ యాజమాన్యం ఒక్కో లారీ వద్ద నుంచి 2వేల నుంచి 2700 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సీరియల్ లేని లారీలకు 4700 చొప్పున తీసుకొని కంపెనీకి చెందిన లారీలని చెప్పుతూ తమ లారీలను నిలుపుదల చేసి, ఆ లారీల్లో లోడింగ్ చేయడంతో రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇవ్వమని అన్నందుకే ఇసుక క్వారీ నిర్వహకులు లోడింగ్ ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక క్వారీకి భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదనే సాకు చూపించి, లోడింగ్ ఆపేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక క్వారీలో ఏర్పాటు చేసిన వేబ్రిడ్జీ కాంటాపై లారీని తూకం వేస్తే ఒ విధంగా, బయట మరో విధంగా తూకంలో తేడాలు వస్తున్నాయని, దీంతో సుమారు 2టన్నుల వరకు నష్టపోతున్నామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా జరుగుతున్న టిఎస్ ఎండిసి అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పెద్దపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### పాల్గొన్న మంత్రులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



పెద్దపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దాసరి అనసూయ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ బీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. జిల్లాలో 16 వేల 800 స్వశక్తి మహిళా సంఘాలకు 15 కోట్ల 74 లక్షల రూపాయలు వడ్డీ సబ్సిడీ కింద ఇప్పటి వరకు విడుదల చేశామని తెలిపారు. జిల్లాలో 67 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 87 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు 9 అద్దె బస్సులు ఏర్పాటు చేశారు. లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. 32 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 41 లక్షల 69 వేల 873 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మహిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు మహిళా సంఘాలతో బ్యాంకు లింకేజీ కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పెద్దపల్లి, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల , సుల్తానాబాద్ మండల సమాఖ్యల ద్వారా ఆర్టీసీ సంస్థకు ఏర్పాటు చేసిన అద్దె బస్సుల మొదటి నెల ఆదాయం 3 లక్షల 47 వేల 340 రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

## చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ సత్పతి పమేలా సందర్శించి ప్రతి బుధవారం నిర్వహించే బోధన కార్య క్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విచ్చేసిన కలెక్టర్ ను మండల విద్యాధికారి సుద్దాల శోభారాణి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ప్రదర్శనను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దేందుకు ఈ పాఠశాల బృందం తీసుకొన్న చర్యలను ఆమె అభినందించారు. అంతే కాకుండా ఈ పాఠశాల విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపిక కావడం, వినూత్న రీతిలో చల్లూరు ఉన్నత పాఠశాల పేరుతో వార్త ఛానెల్ ను ప్రారంభించడం అభినందించారు. ఈలాంటి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చన్నారు. విద్యార్థుల హస్త కళా నైపుణ్యాలను తల్లిదండ్రులకు సైతం చూపించాలన్నారు. విద్యా శాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూ ట్యూబ్ ఛానెల్ ఏర్పాటు చేశామని, పాఠశాలల కార్యక్రమాలు వీక్షించవచ్చన్నారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని ఆమె సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

### - ఇందిరమ్మ గృహాల పరిశీలన....

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో ఐలవేని స్వరూప అనే ఇందిరమ్మ లబ్ధిదారురాలు కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఏమైనాసమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవాలన్నారు. త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ఆయా నిర్మాణ దశల వారిగా బిల్లులు చెల్లిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అంబటి రజిత, ఎంపిడివో ఎం. శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టెన్త్ బ్యాచ్ విద్యార్థులను సన్మానించిన విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

చక్కటి ప్రణాళికలు, నిరంతర పర్యవేక్షణతో విద్యను అందించడం ద్వారా ఘనవిజయాలను చాలా సులభంగా నమోదు చేయవచ్చని విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో 2022..23 10వ తరగతి(టెన్త్) బ్యాచ్ విద్యార్థులు భారతదేశంలోని అత్యున్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల ప్రారంభం నాటి నుండి విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి ఐఐటీలో, నీట్ లో అత్యంత అనుభవజ్ఞులైన నిపుణులైన ఉపాధ్యాయులచే చక్కటి ఫౌండేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆ ఫౌండేషన్ ఫలితంగానే నేడు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ఐటి, ఎన్ఎఫ్ఐటి, ఎయిమ్స్ లలో సీట్లు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.సుమారు 35 మంది విద్యార్థులకు ఐఐటిలలో, ఎన్ఐటిలలో, ఐఐఐటిలలో సీట్లు సాధించారని, ఒక విద్యార్థికి హైదరాబాద్ ఎయిమ్స్ లో ,నలుగురు విద్యార్థులకు ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల్లో సీట్లు రాబోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ప్రణాళికబద్ధమైన విద్య ద్వారా విజయం సాధ్యమైనదని అన్నారు. యజమానం వారు అందించే తోడ్పాటు, వారు చేసే కృషి చాలా మార్గదర్శకమని విద్యార్థులు,తల్లిదండ్రులు యజమాన్యాన్ని ప్రశంసించారు. ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థుల్లో ఎన్.అనిరుద్ సాయి , జె. వామిక, ఐఐటి హైదరాబాద్, వి సంజితారెడ్డి, కే.వీరేంద్ర ప్రసాద్, డి.త్రిదం సాయి ఐఐటి ఖరగ్పూర్, యు.హాసిని ఐఐటి ధన్బాద్, జి.ప్రభంజన్ రెడ్డి ఐఐటి ఇండోర్, మెడికల్ విభాగంలోవి.శశాంక్ రెడ్డి ఎయిమ్స్, హైదరాబాద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు...

# దేవుళ్ల పేరు మీద ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు దండుకున్న పార్టీ బిఆర్ఎస్

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణం సన్నాహక సమావేశం బుధవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి సభ్యుడు ,జిల్లా ఇంచార్జ్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూజిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి త్వరలో నియమించే బోయే కార్యవర్గంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక జిల్లా ఉపాధ్యక్షుడు నియమించాలన్నారు.జిల్లా మొత్తంగా ఒక ట్రెజరర్ ఉండాలన్నారు.ఒక జిల్లా అధికార ప్రతినిధిని నియమించాలన్నారు.ప్రతి బ్లాక్ నుండి ఒక ప్రధాన కార్యదర్శిని నియమించాలనీ కోరారు.పార్టీలో గత మూడు సంవత్సరాల నుండి నిబద్ధతతో పనిచేస్తున్న వారిని కులాల వారీగా గుర్తించి నియామకం చేపట్టాలన్నారు.కార్యకర్తలు మొక్కవోని దీక్షతో పనిచేస్తే మాకు పదవులు వచ్చినాయి,ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందన్నారు.రాహుల్ గాంధీ మాకు చెప్పిండు మిమ్మల్ని నాయకుల్ని చేసిన వారిని మర్చిపోకుండా,వారిని నాయకులూ చేసే వరకు విశ్రమించొద్దని.సమన్వయకర్తలు ఇచ్చిన మీ అందరి జాబితా నా దగ్గరికి చేరింది,అందరికీ న్యాయం చేస్తానని అన్నారు.గతంలో దేశంలో మెంబర్షిప్ విషయంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిన విషయం అందరికీ తెలిసిందే.తెలంగాణ దేశానికే రోల్ మోడల్ కావాలన్నారు.ప్రభుత్వ పదవుల్లో, పార్టీ పదవుల్లో నియామకాలు చేపట్టి అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.దేవుళ్ళు, దేవతల పేర్ల మీద ప్రాజెక్టులు నిర్మించి లక్షల కోట్లు బిఆర్ఎస్ పార్టీవారు దండుకున్నారని ఆరోపించారు.ఎవరైనా ప్రాజెక్టు మీద కట్టి కిందికి నీరు పారిస్తారు, కానీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కింద ప్రాజెక్టు కట్టి పైకి నీరు పారిస్తా అని చెప్పి మనల్ని కింద మీద చేసిండన్నారు.నమ్మిన తెలంగాణను నిండముంచిన కేసీఆర్ ను పాతాళలోకి తొక్కింది కాంగ్రెస్ కార్యకర్తలేనని అన్నారు.తెలంగాణ సంపద దోచుకుని తన పార్టీ పేరు నుండి తెలంగాణ పదాన్ని తొలగించిన మూర్ఖుడు కేసీఆర్ అని విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రుద్ర సంతోష్, సత్తు మల్లేశం, రహమతు హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మానకొండూరు ప్రజల ఆశీస్సులతో శేఖర్ గౌడ్ ఎంపిటీసీ, ఎంపీపీ, సర్పంచ్, జెడ్పిటిసి వంటి పదవులను పొంది ప్రజలకు 20 ఏళ్లుగా మండల ప్రజలకు సేవలందిస్తున్న నాయకుడు అన్నారు. రాబోయే రోజుల్లో శేఖర్ గౌడ్ మరింత ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. అలాగే మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసి శేఖర్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, గడ్డం సంపత్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బోడ రాజశేఖర్, గుర్రం కిరణ్, దండబోయిన శేఖర్, అడప శ్రీనివాస్, రామంచ గోపాల్ రెడ్డి, పిండి సందీప్, గౌడ సంఘం నాయకులు గోపగోని నవీన్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు తిరుపతి గౌడ్, బండి అజయ్ గౌడ్, ఎరుకల తిరుపతి గౌడ్, తాళ్లపల్లి పరశురాముల గౌడ్, దూలం తిరుపతి గౌడ్, బిఆర్ఎస్, గౌడ సంఘం



## 2025..26 ఖరీఫ్ సీజన్‌కు ధాన్యం మద్దతు ధర ఖరారు

### అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, ప్రభాతవార్త

2025..26 ఖరీఫ్ సీజన్ కు ధాన్యం మద్దతు ధర ఖరారయిందని అదనపు కలెక్టర్ డి.వేణు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు రానున్న 2025..26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు, కామన్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ణయించిందని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం అమ్మ వద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమ కట్టడాలు కూల్చివేత

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:

కరీంనగర్ లోని కిసాన్ నగర్ లో అక్రమ నిర్మాణం,అంబేద్కర్ నగర్ లో రోడ్ ఆక్రమించి కట్టిన కాంపౌండ్ వాల్ ని డీటీఫ్ ఆధ్వర్యంలో బుధవారం కూల్చివేయడం జరిగింది.ఈ అక్రమ కట్టడలా కూల్చివేతలో అర్బన్ తహసీల్దార్ నరేందర్,మున్సిపల్ ఏసీపీ శ్రీధర్, మూడవ పట్టణ ఎస్ ఐ,టీపీఎస్ లు సంధ్య, తేజస్విని, టీపీబిఓలు ఖాదర్,డిఆర్ ఎఫ్ ఇంచార్జి లక్ష్మణ్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## ఆర్విన్ ట్రీలో మొక్కల పెంపకం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



వర్షాకాలం,ఆషాఢ మాసం యొక్క ప్రత్యేకతలను పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ ఆర్విన్ ట్రీ స్కూల్ లో ప్రీ ప్రైమరీ చిన్నారులకు మొక్కల పెంపకం,గోరింటాకు గురించి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ముందుగా మొక్కల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ వర్షాలకు కారణమైన మొక్కలను పెంచడం ద్వారా వర్షాభావ పరిస్థితి లేకుండా చేయవచ్చని పచ్చదనంతో ప్రకృతి అందాలను పెంచవచ్చని ఎంతో చక్కగా వివరించారు. మొక్కలను నాటారు. ఉపాధ్యాయులు కూడా మొక్కలు నాటి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఆషాడ మాసం గోరింటాకు యొక్క ప్రాధాన్యతను వివరించడానికి చిన్నారులకు గోరింటాకును పెట్టి గొప్పతనాన్ని వివరించారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను సైతం పాఠశాల యాజమాన్యం వివరించారు.

## వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసావం

◆తల్లి,బిడ్డ ఆరోగ్యం క్షేమం

◆పిహెచ్ సీని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్వో

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది (లక్షీ ్మపూర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పచ్చునూర్ గ్రామానికి చెందిన శీలం స్వాతి సుఖ ప్రసావం చెంది, పండంటి పాపకు జన్మనిచ్చింది. పుట్టిన పాప, తల్లి ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారని వెల్ది పీహెచ్సీ ఇంచార్జ్ డాక్టర్. వెంకటేష్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్.వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ప్రారంభోత్సవం నుండి ఆసుపత్రిలో మొదటి సుఖ ప్రసవం పచ్చునూర్ గ్రామానికి చెందిన స్వాతి రెండవ కాన్పుగా పాపకు జన్మనిచ్చింది. పుట్టిన పాప 2.6 కేజీల బరువు ఉందని, తల్లి ఆరోగ్యం క్షేమంగా ఉందని తెలిపారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ డిఎంహెచ్వో రాజగోపాల్ వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింత సేవలు అందించాలని వైద్య సిబ్బందికి జిల్లా అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హాజీ బాబా, శ్రీనివాస్, టి హెచ్ ఎం రుద్రమదేవి, ఏఎన్ఎంలు మున్నా, శోభ, మరియా, శిరీష, స్వప్న, పద్మ, ఆశా వర్కర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల సభను విజయవంతం చేయండి

మానకొండూర్,ప్రభాతవార్త :

కరీంనగర్ పట్టణంలోని కళాభారతిలో గురువారం నిర్వహించే వికలాంగుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలకపల్లి పౌల్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వికలాంగుల సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద ్కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా రానున్నారని తెలిపారు. జిల్లాలోని వికలాం గులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బిజెపి పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి..



జిల్లా కాంగ్రెస్ నేత సందమల్ల

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో, జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ లబ్ధికోసం భారతీయ జనతా పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై ప్రభుత్వ ప్రజాపాలన అభివృద్ధిని జీర్ణించుకోలేక అక్కసుతో కాంగ్రెస్ పార్టీపై జిల్లా బిజెపి పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు అన్నారు. హుజురాబాద్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో బాబు మాట్లాడుతూ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో, గ్రామాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని నేతలు పనిగట్టుకుని చూడాలని బాబు విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ అడ్డుపడ్డ దాఖలాలు లేవని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా పొన్నం ప్రభాకర్ కొనసాగిన సమయంలోనే ఎంపి నిధుల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అంబేద్కర్ భవనాలు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ సహకారంతో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని నిధులు కేటాయింపుజేసి నిర్మాణం చేయాలని సందమల్ల బాబు సూచించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. దళిత బంధు విషయంలోనూ, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎన్నికల్లో లబ్ధికోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దళిత బంధు రెండోవ నిధుల విడుదలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రభుత్వంతో మాట్లాడిన విషయాన్ని బాబు గుర్తు చేసారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండడంతో బిజెపి నేతలకు హుజురాబాద్ అభివృద్ధి గుర్తుకురావడం హస్యాస్పదం అన్నారు. హుజురాబాద్ అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నగరపంచాయితీగా ఉన్నప్పుడే అంబేద్కర్ భవన నిర్మాణానికి 5లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఆ తదుపరి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణం టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్మాణం మొదలుపెట్టి, మధ్యలోనే పలు కారణాల వల్ల వదిలివేసిన విషయాన్ని కాంగ్రెస్ నేత సందమల్ల గుర్తు చేసారు. పూర్తి విషయాలు తెలుసుకోకుండా బిజెపి నేతలు అబద్దపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధికోసం ప్రయత్నాలు చేయరాదని బాబు హితవు పలికారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ అంబేద్కర్ భవనాలకు నిధులు కేటాయించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణాన్ని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ బాబు, అంబేద్కర్ వాదులకు పూర్తి నిర్మాణం చేయడానికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. బిజెపి నేతలు నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను నిర్మించారో..? చూపించగలరా అని కాంగ్రెస్ నేత బాబు సూటిగా ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ దుబాసి బాబు, సీనియర్ నాయకులు బత్తిని రవీందర్‌గౌడ్, ముక్క రవితేజలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నేడే కేంద్ర సహాయ హోం మంత్రి బండి సంజయ్ రాక...

టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ..
బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి వెల్లడి



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం హుజూరాబాద్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగే మోది కానుకగా టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికి సైకిళ్ల పంపిణీ చేపట్టనున్నారని జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విలేకరలకు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఉదయం 10గంటలకు ప్రభుత్వ పాఠశాల మైదానంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంత్రి బండి చేతల మీదుగా జరుగుతుందని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైస్కూల్ గ్రౌండ్‌లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి పటిష్టమైన వేదిక నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది కానుక పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ తాను స్వయంగా వివిధ కార్పోరేట్ సంస్థల నుండి సోషల్ రిస్పోన్స్‌బులిటీ (సిఎస్ఆర్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు కృష్ణారెడ్డి వెల్లడించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సుమారు 25వేల సైకిళ్లను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ విద్యార్థినీ, విద్యార్థులకు అందించనున్నారు. అన్ని జిల్లా కేంద్రాలు, అన్ని మండల కేంద్రాలలోను గ్రామపంచాయితీల వారిగా సైకిళ్ల పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా సెక్రటరి నర్సింహరాజు, హుజురాబాద్ మండల అధ్యక్షులు రాముల కుమార్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జమ్మికుంట రూరల్ పట్టణ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, జిల్లా జనరల్ సెక్రటరి ఆకుల రాజేందర్, హుజురాబాద్ మాజీ ఫ్లోర్ లీడర్ వెంకట్‌రెడ్డి, బిజెపి నేతలు కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొననున్నారని జిల్లా అధ్యక్షులు తెలిపారు.

# ఆరోగ్య ఉప కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియాతో కలిసి సందర్శించారు. అలాగే జమ్మికుంట పట్టణంలో గల ఆరోగ్య ఉపకేంద్రం - 1, ఆరోగ్య ఉప కేంద్రం - 2, కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్, రికార్డులను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎన్సిడి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్సిడి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని, లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, టిబి వ్యాధి నిర్ధారణ కొరకు ఏసిఎఫ్ క్యాంపులు పెట్టి స్ఫూటం షాంపుల్స్ సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయించాలని, ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలందరూ పాల్గొనేలా చూడాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభలో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద, డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ సనా జవేరియా, డిపిఓ స్వామి, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ ఫర్హాన్‌ఉద్దీన్, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

-- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలని, నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి. నరేష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో బుధవారం డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ముద్దమల్ల చరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ యొక్క ఫీజుల దోపిడి విచ్చలవిడిగా కొనసాగుతుందని, ప్రజల యొక్క అవసరాన్ని అవకాశంగా తీసుకుని లక్షల సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. అనవసరమైన టెస్టులు, మెడిసిన్ పేరుతో విచ్చలవిడిగా డబ్బులు దండుకుంటున్నారని, అనవసరమైన ఆపరేషన్ చేసి ప్రజల యొక్క ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా, రెన్యువల్ చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులు నడుస్తున్నాయని ఆయన అన్నారు. నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జీవన్, అబ్దుల్, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

***జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:***



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామంలోని మృతుడు పర్లపల్లి భద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన భార్య భాగ్య, కూతురు రవళిలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట హుజూరాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, నాగులపల్లి మహేందర్, ఎడ్ల వెంకటేష్, మాడ్గుల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో బుధవారం బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ ముక్క శరత్ కుమార్, డాక్టర్ మౌనిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాలవికాస కో ఆర్డినేటర్లు డాక్టర్ ముక్క శరత్ కుమార్, డాక్టర్ ముక్క మౌనిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మక్కాన్‌సింగ్ రామగుండంకు పార్ట్ టైమ్ ఎమ్మెల్యేనా... ఫుల్ టైమ్ ఎమ్మెల్యేనా

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త





మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండంకు పార్ట్‌టైమ్ ఎమ్మెల్యేనా... ఫుల్‌టైమ్‌ఎమ్మెల్యేనా... అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ప్రశ్నించారు. అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన తరువాత మొదటి సారి గోదావరిఖనికి ఆయనకు డప్పు చప్పుళ్లతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పిస్త్రంచారు. అనంతరం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం పరిసరాల్లో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణల వర్షం కురిపించిన ఆయన, రామగుండంలో ప్రజాస్వామ్య పద్ధతులు తుంగలో తొక్కబడ్డాయని ఆరోపించారు. ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే కిందిస్థాయి నాయకులు రెచ్చిపోతూ హద్దులు మీరి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో గోదావరి నది నిండుకుండలా ఉప్పొంగేదని, కానీ కాంగ్రెస్ హయాంలో గోదావరి ఎడారిగా మారిపోయిందని విమర్శించారు. బూడిదలో కూడా కమిషన్లు వస్తున్నాయనే ప్రచారం జరుగుతోందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బిఆర్ఎస్ పార్టీ ర్యాలీలకు ఆంక్షలు విధిస్తూ, కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. పోలీసులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లకు లోనుకావద్దని సూచించారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు క్వాటర్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, ఇప్పటి వరకు ఎన్ని క్వాటర్లు కట్టించారో తెలపాలని డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో ఇళ్లను కూల్చివేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు పెంచుతామన్న పెన్షన్ ఇప్పటి వరకు పెరగలేదని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండంలో అరాచక పాలన కొనసాగుతోందని, హైకోర్టు స్టే ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరు మాట్లాడినా దాడులకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశమే కాంగ్రెస్ పార్టీకి లేదని ఆరోపించిన ఆయన, ఇప్పటి వరకు ఇందిరమ్మ గృహాలు ఎన్ని ఇచ్చారో, రామగుండానికి ఎంత నిధులు మంజూరు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రామగుండంలో స్కాములు, కూల్చివేతలు తప్ప అభివృద్ధి ఏమీ కనిపించడం లేదు అంటూ ఆయన విమర్శలు గుప్పించారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- ప్రధాని మోడీకి లక్ష పోస్ట్ కార్డు లతో ఉద్యమం
- లక్ష మందితో ప్రధాని మోడీకి పోస్ట్ కార్డు ఉద్యమం
- ఖనిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు
- జాతీయ చైర్మన్ జేరిపోతుల పరశురాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



కరెన్సీ నోట్లపై భారతరత్న, ఆర్.బి.ఐ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఢిల్లీ నుండి వస్తున్న జీప్ యాత్రకు, బుధవారం గోదావరిఖని పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన స్వాగతం పలికారు.కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ సాధన సమితి జాతీయ చైర్మన్ జేరిపోతుల పరుశురాం, జాతీయ కన్వీనర్ బొల్లి,స్వామి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి,, గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా జేరిపోతుల పరుశురాం, శనిగరపువ్వ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు మాట్లాడారు, దశాబ్ద కాలంగా ఆర్.బి.ఐ రూపకర్త బిఆర్ అంబేద్కర్ బొమ్మను భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు, దేశ ప్రధానితోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు పార్లమెంటు సభ్యులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి చలనం లేదన్నారు, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్ర కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి లక్ష పోస్ట్ కార్డు లతో ఉద్యమం చేపట్టినట్టు వారు వెల్లడించారు, ఢిల్లీలో చేపట్టే దళితులపక్షం సమావేశానికి అన్ని సంఘాలు హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈఓ మిట్టపల్లి రాజేందర్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, నాయకులు బొచ్చు శంకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యాసర్ల చిరంజీవి, ఎక్కిరాల రమేష్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, వెంకటేష్, ఈర్ల శ్రీనివాస్, దళిత నాయకులు గొట్టే తిరుపతి, నేరువట్ల నరసయ్య, గాలి పెల్లి సహదేవ్, కొంకటి సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాలు

జూలపల్లి,ప్రభాతవార్త

:జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో బుధవారం రోజున మడేలేశ్వర స్వామి బోనాల కార్యక్రమంలో భాగంగా రజక సంఘ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకొని రజక సోదర,సోదరీమణులతో కలిసి డప్పు చప్పుల్లతో,ఒగ్గు కళాకారుల నృత్యాలతో,వైభవంగా ఒక పండుగ వాతావరణంలో పోచమ్మ తల్లి గుడి వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని,రజక సంఘ సభ్యులతోపాటు,జూలపల్లి మండల ప్రజలందరూ, సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,పాడి పంటలతో చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగింది.తదనంతరం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ని రజక కుల సంఘ పెద్దలు మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కూనరాజుల రాజయ్య,కుల సంఘ పెద్దలు కూనరాజుల రాములు,కూనరాజుల భూమయ్య,కాల్వ అంజయ్య,తోటపల్లి సంపత్, తోటపల్లి శంకర్,అరికోల్ల స్వామి, తోటపల్లి లచ్చయ్య,కూనరాజుల మోహన్,కూనరాజుల కనుకయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరికోల్ల మల్లేష్,కోరెపు ఓదెలు, కోరేపు శ్రీనివాస్,కనకట్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## ఎంబిఎ విద్యార్థుల ఇండస్ట్రీయల్ విజిట్

పెద్దపల్లి, ప్రభాతవార్త




పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాల ఎంబిఎ విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఇండస్ట్రీయల్ విజిట్ చేశారు. హైదరాబాద్ పటాన్‌చెరులోని ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని బుధవారం సందర్శించారు. ఫుడ్ ప్రొడక్ట్స్, వాటి ఉత్పత్తి ప్రక్రియలు, ప్రొడక్షన్ ఏ విధంగా జరుగుతుందని, లేఅవుట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రక్రియ, ఆర్గనైజేషన్ స్ట్రక్చర్, ఎంప్లాయిబులిటీ స్కిల్స్ గురించి ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకంలో, కార్యాచరణలో విద్యార్థులకు నైపుణ్యత పెంపొందించే విధంగా ఇండస్ట్రియల్ విజిట్స్, ఫీల్డ్ ట్రిప్స్, సెమినార్స్, వర్క్ షాప్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎ విభాగధిపతి డాక్టర్ ఆరిఫ్, సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ అంబికా, ఉపాధ్యాయులు శ్రీలత, రమేష్, సాయి, శ్రావణి తదితరులున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మిట్టపల్లి

సుల్తానాబాద్ ప్రభాతవార్త




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు బిజెపి జిల్లా నాయకుడు, సామాజికవేత్త, కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ బుధవారం మరో మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఒక పుష్పగుచ్చాన్నీ అందించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. పెద్దపెల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే రాబోవు ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో జెండా ఎగురవేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, అమరగాని ప్రదీప్, కొల్లూరి కుమార్ లు పాల్గొన్నారు.

## పగలే వెన్నెఎన్గల్‌లో పట్టపగలు వెలుగుతున్న వీధిలైట్లు

చందుర్తి,జూలై16: ప్రభాతవార్త

విద్యుత్ ను ఆదా చేయాలని ప్రభు త్వం ఆదేశిస్తున్నప్పటికీ ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదు. కొన్ని గ్రామాలలో మాత్రం విద్యుత్ వృధా అవుతుంది. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో పట్టపగలు కూడా వీధిలైట్లు వెలుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. మండలంలోని ఎక్కువ గ్రామాలలో 24 గంటలు వీధిలైట్లు వెలుగుతున్న అటువైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పంచాయతీలకు కూడా నెలవారీగా విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయి. పగలు, రేయి అన్న తేడా లేకుండా వెలుగుతుండడంతో విద్యుత్ వృధా అవుతుంది. ప్రభుత్వం విద్యుత్ వృధా చేయకుండా వాడుకోవాలని పేర్కొన్నప్పటికీ అధికారుల అలసత్వంతో వీధిలైట్లతో విద్యుత్ వృధా అవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాగంపేటలో గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష ్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె



అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చీకటి కుమారస్వామి, కడారి శంకర్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవి, దూస కైలాసపతి, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, కుందేళ్ళ. బాలకిషన్, కళ్లెం. రవీందర్ రెడ్డి, బుస.భీమయ్య, ఎండి.పాషా, ఎరుకల.పరశు రాములగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కనుకట్ల సురేష్, ఈర్ల.కుమార్, మామిడి. శ్రావణ్, సింగసాని.ఓదయ్య, ఐతరవేణి.లచ్చయ్య, కోమల్ల.అశోక్, దీకొండ. రాజు, దీకొండ.స్వామి, ఎలిగేటి.శ్రీనివాస్ గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు బొమ్మరవేణి. భూమయ్య, ఆవుల.రాజయ్య, ఉడుత.రాజేశం, దీకొండ. రత్నసాయి, జక్కుల జనార్ధన్, పల్లపు కుమార్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశలోనే సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి

### విద్యాధరి విద్యాసంస్థల అధినేత జువ్వాడి వెంకటేశ్వరరావు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,** నేటి తరం విద్యార్థులు విద్యార్థి దశలోనే సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని విద్యా దారి విద్యాసంస్థల అధినేత జువ్వాడి వెంకటేశ్వరరావు అన్నారు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగను పాఠశాల ఆవరణలో విద్యార్థులతో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు సంస్కృతి సాంప్రదాయాలను భావిత రాలకు అందించాలంటే విద్యార్థులే కీలకమని అన్నారు నేడు నేర్చుకున్న పద్ధతులు సంస్కృతులు భావితరాలకు వీరే అందిస్తారని విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా బోనాలను ఎత్తుకొని ఆటపాటలతో సంస్కృతిని నలుదిశల చాటి చెప్పారు పోతరాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జువ్వాడి హరిచరణ్ రావు జువ్వాడి మోనికరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

మల్యాల, ప్రభాతవార్త



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు నుండి మొదలుకొని జడ్పీ వరకు బిజెపి జెండా ఎగరాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో సమాయత్తం కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బింగి వేణు కోరారు, మల్యాల మండల కేంద్రంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతో 6 గ్యారెంటీలతో 420 హామీలతో పూర్తిగా విఫలమైందని, 11 సంవత్సరాలలో కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనలో గ్రామీణ ప్రాంతాలు మెరుగైన సౌకర్యాలు గ్రామ పంచాయతీలు అభివృద్ధి కోసం నిధులు అందజేసి అభివృద్ధికి బాటలు వేసిన మోడీ సర్కార్ అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించాలని సూచించారు, కేంద్ర హోం శాఖ మంత్రి ఎంపీ బండి సంజయ్ సహకారంతో మల్యాల మండలంలో అనేక సీసీ రోడ్డుతో పాటు బోరు వేయడం జరిగిందన్నారు, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి శ్రేణులు ముందుకు సాగాలని, ఎన్నికల్లో బిజెపి విజయానికి కలిసికట్టుగా పాటుపడాలన్నారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సంఘని రవి ,కొల్లూరి గంగాధర్ ,రాచర్ల రమేష్ ,కోడిదల రాజయ్య, ముదిగంటి రాజు, నాయకులు బొట్ల ప్రసాద్, కెల్లేటి రమేష్, లక్ష్మారెడ్డి, కొను లక్ష్మణ్, కొండ బత్తిని గంగాధర్, కొక్కెర మల్లేష్ యాదవ్ గౌతమ్, చక్రం, గంగ స్వామి, సాయికుమార్, జనగాం రాములు, లత, రమా జ్యోతి ఆనందం పాల్గొన్నారు

# విద్యార్థినికి సైకిల్ పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



హరికిషన్ ఇప్పనపల్లిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రధానో జపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఎంపీ యుపిఎస్ భూపాలపట్నం. నుండి తమ పాఠశాలలో చేరిన . కే అనువర్ష ఎనిమిదో తరగతి విద్యార్థిని కి సైకిల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సెక్రెటరీ జమున సహకారంతో దూర ప్రాంతం నుండి మన పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఇప్పటికే స్పోర్ట్స్ డ్రెస్సెస్,40 సైకిళ్లు పంపిణీ చేశారని తెలిపారు.తమ సమయమును ఆదా చేసుకొని, ఆర్థిక భారం తగ్గించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని. ఆకాంక్షించారు. డబ్ల్యూ,డి, డబ్ల్యూ,ఎస్ సంస్థ వారు . అనేక సౌకర్యాలు కల్పిస్తున్న తమ పాఠశాలలో చొప్పదండి పరిసర ప్రాంత విద్యార్థినులందరూ అడ్మిషన్స్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ కే సమత పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ కుటుంబనికి అండగా నిలిచినా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

*గంగాధర,ప్రభాత వార్త..*

గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయం లో గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారుఆనాటి బిఆరెస్ ప్రభుత్వం వారికి సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ నేపథ్యం లో చేసిన పనులకు ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని ఆర్థిక ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది నిన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నారువిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా



బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు చెప్పి ధైర్యం నింపారు. ఏ సమస్య వచ్చిన తనను కుటుంబ సభ్యుడిగా బావించి చెప్పాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారుసర్పంచులకు చెల్లించే బిల్లుల విషయం లో ఆనాటి బిఆరెస్ పార్టీ అనుసరించిన నీచమైన విధానాల వల్లే ఈరోజు సర్పంచులు అప్పుల ఊబిలో చిక్కుకు పోయారు అని బిల్లులు చెల్లిస్తాం పనులు చేయండి అని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం సర్పంచులను ఆర్థికంగా వాడుకుని వారికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ బిఆరెస్ పార్టీ అని తీవ్రంగా విమర్శలు చేశారు

# సైన్స్ వింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా వెంకట రమణాచారి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,**కరీంనగర్ నగరంలోని కార్ఖానా గడ్డ ప్రభుత్వ సైన్సింగ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వి వెంకటరమణాచారి బాధ్యత లను స్వీకరించారు పెద్దపల్లి జిల్లా లోని జూలపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ ఉపన్యాసాలుగా విధులను నిర్వహించిన ఆయన పదోన్నతి పై ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ వింగ్ ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయనకు కళాశాల ఉపన్యాసకులు సిబ్బంది స్వాగతం పలికారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ వెంకటరమణాచారి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పకడ్బందీ ప్రణాళిక

**ఆరు ఎంపీపీలు, ఆరు జెడ్పిటిసిల కైవసానికి కసరత్తు**

**సత్యం సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులతో ప్రజల్లో నూతన ఉత్సాహం**

**ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే మేడిపల్లి**

**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికల ను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధం అవడంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో పట్టు సాధించేందుకు పకడ్బందీప్రణాళికను రూపొందిస్తున్నారు ఈ మేరకు చొప్పదండి నియోజకవర్గం లో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నియోజకవర్గంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ముందస్తు ప్రణాళికను పకడ్బందీగా సిద్ధం చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం చొప్పదండి నియోజకవర్గం లో చొప్పదండి రామడుగు గంగాధర బోయినపల్లి కొడిమ్యాల మల్యాల మండలాలు ఉన్నాయి ఈ మండలాలలో ఆరు ఎంపీపీ స్థానాలు ఆరు జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుని కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నేటి వరకు రాష్ట్రంలోనే తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు ఆయనకు ఫ్లెక్సీలు పెట్టాలని మోజు లాంటివి లేవు అభివృద్ధి చేయాలని లక్ష ్యం మాత్రం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది అవినీతి రహిత పరిపాలనను నియోజకవర్గంలో అందిస్తున్నారని పలువురు మేధావులు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు తనదైన శైలిలో ప్రజలకు దగ్గరవుతూ అందుబాటులో ఉంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరుస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలవాలని లక్ష్యంతో పార్టీ కార్యకర్తలను నాయకులను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండల శాఖ అధ్యక్షులకు గ్రామ శాఖ అధ్యక్షులకు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు పాలకవర్గాలకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం ప్రభుత్వం సన్నబియ్యం అందించడంతో ప్రజలు సన్నబియ్యంతో కడుపు నింపుకుంటున్నారని దీనితో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు మరింత బలం పెరిగిందని ధీమాతో ఉన్నారు గతంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి సర్కార్ ఏకధాటిగా 40 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో ఎందరో నిరుపేదలకు ఈ కార్డులు ఉపయోగపడతాయని భరోసాగా ఉన్నారు గతంలో డబ్బులు బెడ్ రూములు రాలేదని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని ధీమాతో ప్రచారంలో ముందుగా కాంగ్రెస్ నాయకులు దూసుకెళ్తున్నారు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కూడా ఎక్కడ అవినీతికి తావు లేకుండా అందిస్తున్నారని నియోజకవర్గంలో పలువురు పేర్కొంటున్నారు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విశిష్ట కృషి చేస్తున్నారు స్థానిక సంస్థల్లో విజయ దంకా మోగిస్తామని ధీమాతో ఉన్నారు

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

◆మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

మెప్మా ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండల పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని



తెలిపారు. కలెక్టర్ వెంట వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్, పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ అధికారులు, డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ హుండీ ఆదాయం రూ.1.59కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం 9 రోజుల హుండీ ఆదాయం రూ.1కోటి 59లక్షల 52వేల, 901 వచ్చిందని ఆలయ ఈవో రాధాబాయి తెలిపారు. బుధవారం రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు చేపట్టారు. ఈ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి పాల్గొంది. ఎస్‌పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేశారు. కాగా హుండీ ఆదాయం నగదు రూ.1కోటి 59లక్షల 52వేల, 901 రాగా, మిశ్రమ బంగారం 279 గ్రాములు, మిశ్రమ వెండి 14కిలోల 700 గ్రాములు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల వితరణ

చందుర్తి, జూలై 16: ప్రభాతవార్త



చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సిద్దిపేటకు చెందిన అయిత పురుషోత్తం , కొమురవెల్లి విద్యాసాగర్ విద్యార్థులు మధ్యాహ్న భోజనము చేయుటకు 140 ప్లేట్లు వితరణ చేశారు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, తమ వంతు చేయుతగా ప్లేట్లు అందించామని, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందు తుందని, ప్రభుత్వ పాఠశాల విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దాతలు విద్యర్థులను కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్లేట్లను అందించిన పురుషోత్తం, విద్యాసాగర్ ను మండల విద్యాధికారి వినయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, కనకయ్య, జ్యోతిరాణి, సావిత్రి, సరోజ, పద్మ ,విద్యార్థులు పాల్గొన్నారు

## బిసి ఆర్డినేన్స్ కేవలం స్థానిక ఎన్నికల స్టంట్ మాత్రమే

జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున మీడియా సమావేశం ఏర్పాటుచేసిన జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావా వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 నెలల తర్వాత ఆర్డినేన్స్ తీసుకొచ్చి బిసిలా కోసం గొప్పగా చేశామానడం సిగ్గుచేటు అని బిసిలను మోసం చేసే కుట్ర ఈ ఆర్డినేన్స్ అన్నారు బిసిలా పక్షాన నిలబడి బిసిలకు న్యాయం చేసింది బిఆరెస్ టిఆర్ఎస్ ప్రభుత్వమేనాని సందర్భంగా తెలిపారు అసెంబ్లీ లో బిల్లు పెట్టక ఆర్డినేన్స్ తేవడం ఎందుకు మొదట్లోనే ఆర్డినేన్స్ తెస్తే అయిపోయేది కాదా అని ప్రశ్నించారుబిసిలకు రూ 1000 కోట్ల నిధులు కేటాయించి బిసిలలో ఉన్న అనేక కులాల కుల వృత్తులకు మనుగడ ఊతం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని స్ట్రీట్ వేండర్ లను సైతం ఆదుకున్న ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు 20 నెలల కాంగ్రెస్ పాలనలో బిసి సామజిక వర్గాలకు చేసిన లబ్ది ఏంటో బిసి సమాజం కు చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రజక నాయిబ్రాహ్మణ సోదరులకు 250 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ సరఫరా దోబి ఘాట్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గొల్ల కురమలకు గొర్రెల పంపిణి అందించిన ఔనత్యం కేసీఆర్ కే దక్కుతుందని కుల వృత్తుల మీద ఆధారపడ్డ వాళ్లకు చేయూత అందించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ రైతు భరోసా నిధులు విడుదల కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిసి ల కోసం మీరేం చేశారు కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది అని ప్రశ్నించారుబీసీ ల కోసం కవితక్క అన్ని కుల సంఘాల తో కలిసి అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీ ల కోసం పోరాటం చేశారన్నారు ఆర్డినేన్స్ లు న్యాయపరంగా చెల్లుబాటు అయ్యే పరిస్థితి లేదనిజయలలిత హయాంలో తెచ్చిన ఆర్డీ నేన్స్ కూడా కోర్టులు కుట్టి వేశాయని సందర్భంగా గుర్తు చేశారు రేవంత్ రెడ్డి మాట ఎట్లాయితే ప్రజల్లో చెల్లుబాటు కాకుండా పోయిందో అయన తెచ్చిన ఆర్డినేన్స్ సైతం కోర్టుల్లో చెల్లుబాటు కాదని ఏద్దేవా చేశారు నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచి 9వ షెడ్యూల్ లో రిజర్వేషన్ లు చేర్పించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్రజా క్షేత్రం లో గుణపాఠం తప్పదన్నారుఈ సమావేశం లో అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షుడు వొళ్ళం మల్లేశం, మాజీ ప్రజాప్రతినిధులు బుర్ర ప్రవీణ్ గౌడ్, నాడెపు శంకర్ ఎల్ల రాజన్న మాజీ ఏఎంసీ డైరెక్టర్ దయాల మల్లారెడ్డి సీనియర్ నాయకులు చింతల గంగాధర్ పట్నం అనురాధ గంగిపెల్లి వేణు నీలి ప్రతాప్ హరీష్ పెండెం గంగాధర్ భూమేష్ లతో పాటు బిసి ప్రతినిధులు తదితరులున్నారు

## యువత మత్తుకు బానిస కావద్దు

మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు

మహాదేవపూర్, జులై 16, ప్రభాతవార్త

మహాదేవపూర్ యువత మత్తు పదార్థాలైనటువంటి గంజాయి, డ్రగ్స్ కు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు అన్నారు. సమాజ నిర్మూలనకు కృషి చేసే విధంగా యువత నడుచుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలు సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని మండలంలోని లోని 8 మంది గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో హరితహారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలమేరకు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## గ్రామంలో చేపట్టిన ఉపాధి హామి పనులపై గ్రామ సభ

◆ స్పెషల్ ఆఫీసర్ నటరాజ్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈజీఎస్ లో భాగంగా జరిగిన అభివృద్ధి పనులపై స్పెషల్ ఆఫీసర్ నట రాజ్, ఉపాధిహామి ఎపీఓ రాజయ్య బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు గ్రామంలోజరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి సోషల్ అడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ ఆడిట్లో పనులకు వచ్చిన నగదు చెల్లింపుల వివరాలుగ్రామస్తులకు, ప్రజాప్రతినిధులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకల తిరుపతి, ఎంపీఓ రాజేశ్వర్, టీఎ ధనుంజయ్, కార్యదర్శి రాందాస్, సోషల్ ఆడిట్ అధికారులు, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్స య్య, తూం జలపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విజయలక్ష్మి

చందుర్తి, జూలై 16: ప్రభాతవార్త



చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా విజయలక్ష్మి మ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా సదాశివపేట ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ ను ఆధ్యాత్మిక బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళిక బద్దంగా చదవాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ అధ్యాపక బృందం సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులకు డైరీల పంపిణీ

చందుర్తి, జూలై 16: ప్రభాతవార్త



భారతి ఎయిర్టెల్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో చందుర్తి మండలం నర్సిం గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో బుధవారం విద్యా ర్థులకు డైరీలను అంద జేశారు. సుమారు 130 మంది విద్యార్థులకు డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ప్రతి ఏటా డైరీలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, మహేష్, బన్నాజీ, ఈగ శ్రీనివాస్, బాల్ రెడ్డి, సాగర్, కార్తీక్, పావని విద్యార్థులు ఉన్నారు.

# మంథని లో ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలు





మంథని ప్రభాతవార్త

గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర బెస్తలు బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుపుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర బెస్తలు తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా అలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గోదావరి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్!!తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలను ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనంతరం గోదావరి తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెపై గంగమ్మ తల్లి, గౌరమ్మ, మత్స్యగిరింద్ర, చేప, తాబేలు ప్రతిమలను పెట్టి వివిధ రకాల పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఆనంతరం గంగ, గౌరమ్మలతో పాటు మత్స్యగిరింద, చేప, తాబేలు ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగాపుత్రులు ప్రసాదంగా స్వీకరించడంతో పాటు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, అంకరి ప్రకాశ్, అంబటి సతీష్, అంబటి శ్రీనివాస్, గట్టయ్య, సౌళ్ల స్వామి, ఆటికేటి నరేష్, అంకరి శివమురళీ, ఆటికేటి కోటేష్, మోసం నర్సయ్య, జీడుల రాజేందర్, మోసం శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

## బాలికల కళాశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం



మంథని ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం డిజిటల్ తరగతులు ప్రారంభమయ్యాయి. విద్యార్థిలో నైపుణ్యాన్ని పెంచేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా అకాడమిక్ ఇయర్ లో భాగంగా వీటిని ప్రారంభించారు. సైన్స్ గ్రూపు సంబంధించి నీట్, ఏప్సెట్ తరగతులు, ఆర్ట్స్ గ్రూపు సంబంధించి క్లాట్, సిఏ ఫౌండేషన్ తరగతులను బోధించనున్నారు. రెగ్యులర్గా జరిగే తరగతులతో పాటు డిజిటల్ క్లాస్ లు నిర్వహిస్తారు.డిజిటల్ క్లాసులను ప్రారంభించడం పట్ల విద్యార్థినులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందించడమే లక్ష్యంగా బోర్డు ఉన్నట్లు ప్రిన్సిపల్ సయ్యద్ సలీం తెలిపారు.

## వన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన



గోదావరిఖని, ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె ఓసిపి 5 వద్ద నేడు జరిగే వన మహోత్సవ ప్లాంటేషన్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారుల బృందంతో కలిసి జిఎం డి.లలిత్ కుమార్ ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ముందుగా సంబంధిత ప్రాజెక్ట్ ఉన్నత అధికారులతో సమీక్షించారు. తదనంతరం ఓసిపి 5 డంపు పైకి వెళ్లి ప్లాంటేషన్ స్థలాన్ని పరిశీలించారు. ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతారని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్లాంటేషన్‌కు సంబంధించిన మొక్కలను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలు నాటుటకు వీలుగా గుంతలను ఏర్పాటు చేయాలని, స్టేజీ ఏర్పాటు, షామియాన, వాహన పార్కింగ్, సిటింగ్ తదితర పనులను వెనువెంటనే చేపట్టాలని, ఎక్కడ కుడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డిజిఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజిఎం సివిల్ వర ప్రసాద్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, మేనేజర్ అనిల్ గబాలే, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సేఫ్టీ అధికారి పోనోగోటి శ్రీనివాస్ సీనియర్ పిఓ హనుమంత రావు, సర్వే అధికారి చంద్ర మోళి తదితరులున్నారు.

## సమస్యలపై మంత్రికి వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు జిల్లా విశ్వబ్రాహ్మణ మాత్ర సంఘం కట్ట రాజానందం విజ్ఞప్తి చేశారు. బుధవారం పెద్దపల్లిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు జిల్లా విశ్వబ్రాహ్మణ మాత్ర సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగుల మల్యాల కుమారస్వామి, కోశాధికారి నాగవెల్లి శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు వంగళ తిరుమలేష్, మడుపు అంజయ్య, స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి కొక్కొండ రమేష్, ముడుపు రాంనర్సయ్య తదితరులున్నారు.

## ఘనంగా ఆషాడ మాస బోనాలు, గోరింటాకు వేడుక

గోదావరిఖని, ప్రభాతవార్త





గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు, గోరింటాకు వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె కిషన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆషాడ మాసం బోనాలు, గోరింటాకు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ జి.శారద మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా జరిగే బోనాలు, గోరింటాకు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు కూడా వారి యొక్క అభిప్రాయాలను తెలిపారు. బోనాల సందర్భంగా తయారు చేసినటువంటి ప్రసాదాలను విద్యార్థులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సభ్యులు పి.సవిత, పి.శ్రీదేవి, డాక్టర్ డి.కిరణ్మయి, సుమలత, అరుణ, ఉషారాణి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని సందేశాన్ని ఇచ్చారు.

## ఇద్దరికి చూపులు ప్రసాదించిన మొండయ్య..

ఓదెల ప్రభాతవార్త..

ఓదెల కేంద్ర నివాసి నేత్రదాత అప్పని మొండయ్య కు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అప్పని మొండయ్య మరణించగా, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానం పై అవగాహన కల్పించడంతో, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో ఏవీపీ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కూతురు అల్లుడు రామినేని లక్ష్మి ృ, మల్లయ్య మనుమలు మనుమరాండ్లు రాజ్ కుమార్, రాకేష్, స్రవంతి, సంధ్యారాణి లకు , పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ భీష్మాచారి,క్యాతం మల్లేశం, మేర్గు సారంగం, సూత్రాల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు,నేత్రదాతకు నివాళులు అర్పించారు సమాజ హితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూరు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూర్ అయ్యాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 120 బంకర్ బెడ్స్ ను డీఈఓ మాధవి ఆధ్వర్యంలో పాఠశాలకు పంపించారు.60 పైన,కింద ఉండే డబుల్, 60 సింగిల్ కాట్ ఇనుప మంచాలు పాఠశాలకు చేరాయని స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. వీటిని మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు, కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా మైసమ్మ తల్లి బోనాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 2 ఓసీపీ3లో అంగరంగ వైభవంగా మైసమ్మ తల్లి బోనాలు జరిగాయి. కృషి భవన్ వద్ద జరిగిన ఈ బోనాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, జీఎం బి.వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిండిన ఈ జాతరలో డప్పు చప్పుళ్లు, శివసత్తుల కర్ర సమరాలు, పోతురాజుల విన్యాసాలు చూసేందుకు భక్తులు కదలివచ్చారు. భక్తి పారవశ్యంతో భక్తులు తమ తమ బోనాలు సమర్పించి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లింపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి పల్లె సంస్కృతిని ప్రతిబింబించే ఉత్సవాల్లో పాల్గొనడం అనేది సమాజానికి మన సంబంధాన్ని మరింత బలపరచే సందర్భమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, వివిధ సంఘాల యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సారు...మాకు రోడ్డు వేయించరు

చెడిపోయిన కేజీబీవి పాఠశాల రోడ్డు

వీధి లైట్లు వెలగక ఇబ్బందులు

రోడ్డు వేయించాలని విద్యార్థినిల తల్లిదండ్రుల వేడుకోలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సారు మాకు రోడ్డు వేయించరు అన్న వార్త బుధవారం వార్త దినపత్రికలో ప్రచురితమవటంతో పంచాయతీరాజ్ అధికారులు స్పందించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ పాఠశాలకు రోడ్డు బాగాలేదని కంకర తేలి రోడ్డు చెడిపోయిందని చెడిపోయిన రోడ్డు వల్ల పాఠశాల విధులకు వెళ్లేవారికి,పిల్లలను చూడటానికి వచ్చే వారి తల్లితండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బుధవారం వార్త దిన పత్రికలో కథనం ప్రచురితమవటంతో స్పందించిన పంచాయతీరాజ్ డి ఈ అశ్విన్ కేజీబీవీ పాఠశాల రోడ్డును పరిశీలించారు. ప్రత్యేక అధికారి పద్మను వివరాలు అడిగి తెలుసుకున్నారు వారి యొక్క ఇబ్బందులను గమనించి 15 రోజులలోపు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేపిస్తామని పంచాయతీరాజ్ డి ఈ అశ్విన్ ప్రభాతవార్త కు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి వీధి లైట్లు ఏర్పాటు చేపించారు .ఈ సందర్భంగా వార్త దినపత్రికకు,స్పందించిన అధికారులకు కేజీబీవి ప్రత్యేకాధికారి పద్మ,ఉపాధ్యాయినిలు,విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్ పి టి సి ,ఎంపీపీ స్థానాలను ఖరారు చేసిన ప్రభుత్వం

◆ జిల్లాలో పెరిగిన స్థానాలు

◆రామగుండం నియోజకవర్గంలో మరో మూడు ఎంపీటీసీ స్థానాలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్టంలో జిల్లా పరిషత్ టెరిటోరియల్ కంస్టిట్యూన్సీలు (జెడ్పిటిసీలు), మండల పరిషత్ టెరిటోరియల్ కంస్టిట్యూన్సీలు (ఎంపీటిసీలు) సంఖ్యలను రాష్ట ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.సమాచారం ప్రకారం రాష్ట వ్యాప్తంగా మొత్తం 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు ఉండగా, మొత్తం ఎంపీటీసీ స్థానాల సంఖ్య 5773గా ప్రభుత్వం ఖరారుచేసింది.ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లాలోనీ 13 జడ్పిటిసి స్థానాలు ,13 ఎంపీపీ స్థానాలను ప్రభుత్వం ఖరారు చేసింది .136 ఎంపీటీసీ స్థానాలకు సవరణ చేసింది .రామగుండం నియోజకవర్గంలో అంతర్గాం, పాలకుర్తి మండలాలకు జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలు ఖరారు అయ్యాయి. గతంలో లింగాపూర్ ,ఎలకలపల్లి , అక్బర్ నగర్ గ్రామాల లో ఎంపిటిసి స్థానం ఉండగా ప్రభుత్వం ఆ గ్రామాలను రామగుండం కార్పొరేషన్ పరిధిలో కి తీసుకువచ్చింది . ఈ క్రమంలో కుందనపల్లి గ్రామాన్ని కేంద్రంగా చేస్తూ మరో ఎంపీటీసీ స్థానాన్ని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. దీంతో అంతర్గాం మండలంలో ఐదు ఉన్న ఎంపీటీసీ స్థానాలు 6 స్థానాలు కు మార్పు అయినట్లుగా సమాచారం.విధి విధానాలు వచ్చాకే వీటి స్థానాలు తెలియాల్సి ఉంది. పాలకుర్తి మండలంలో కొన్ని గ్రామాలను కొత్తగా ఏర్పాటు చేయడంతో మరిన్ని ఎంపీటీసీ స్థానాలు ఖరారు అయినట్లు తెలుస్తోంది.ఈ నిర్ణయం వచ్చే రోజుల్లో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఎంతో కీలకంగా మారింది. నియోజకవర్గాల పునర్విభజన, జనాభా లెక్కలు, ఇతర పరిపాలనా అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఉపాధ్యాయ సద్దుబాటు ఉత్తర్వులను వెంటనే సవరించాలి

చందుర్తి,జూలై 16: ప్రభాతవార్త

అసంబద్ధమైన ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే సవరించాలని డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి అన్నా రు.బుధవారం డిటిఎఫ్ ఉపా ధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యాశాఖ సూపరిండెంట్ భూప తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జీవో 25 ఉత్తర్వులకు విరుద్ధంగా ఉపాధ్యాయుల సర్దు బాటు చేశారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు ప్రక్రియ జరగలేదని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ఉపాధ్యాయుల సర్దుబాటు సమంజసంగా జరపలేదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటులోని లోపాలను వెంటనే సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట కౌన్సిలర్ చక్రపాణి పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షను

◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆ మారుపాకలోని ప్రభుత్వ స్కూళ్లలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త





జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో!!గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి , ప్రీప్రైమరీ,ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు.బడి బాట కార్యక్రమం లో ఏమి చేశారని ప్రశ్నించారు.ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు.విద్యార్థులను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.అలాగే అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొత్తం కలియతిరిగి పరిశుభ్రంగా లేకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు.అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కాగా కలెక్టర్ ఆదేశాలతో ఇతర పాఠశాలలో ఉన్న ఫర్నిచర్ ను వెంటనే అధికారులు తెప్పించి పారుపాక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు

## నృసింహాలయానికి ఫ్యాన్లు బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురికి చెందిన లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్ తన జన్మదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్షీ ృనరసింహస్వామి దేవాలయానికి 4 వాల్ ఫ్యాన్లను బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం శ్రీనివాస్ కు స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, పప్పుల శ్రీనివాస్, రంగ హరినాథ్, రాపర్తి నర్సయ్య, గునిశెట్టి రవీందర్ ,కొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

ధర్మపురి ప్రభాతవార్త



ధర్మపురి మండలం జైన గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ రఘువరన్ బుధవారం పరిశీలించారు. కొనసాగుతున్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా సంఘ సభ్యులు విద్యార్థులతో కలిసి పూల మొక్కలను నాటారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పిఎస్ఆర్

ఎండపల్లి, ప్రభాతవార్త



విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట నాయకులు పీఎస్ఆర్ పొనుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు,మండలంలోని కొత్తపేట గ్రామంలో పలు ఆలయాలు,పోచమ్మతల్లి,పోతురాజు, నాభిశిల (బొడ్రాయి),భూలక్షి ృ మహాలక్షి ృ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో రాష్ట నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు పాల్గొన్నారు,వీరి వెంట మండల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఎండపల్లి ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని మండల బారాస పార్టీ అధ్యక్షులు జగన్ అన్నారు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండలంలోని రాజారాంపల్లిలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజారాం పల్లిలోని స్వామి వివేకానంద కూడలిలో గులాబీ జండాను ఎగుం వేశారు.అనంతరం గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని మండిపడ్డారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్, రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలి

**మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నాం**
**మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలి**
**మంత్రి దాసరి అనసూయ్య (సీతక్క)**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త




మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని, పది మందికి ఉపాధి కల్పించాలని మంత్రి దాసరి అనసూయ్య (సీతక్క) అన్నారు. బుధవారం పెద్దపల్లిలో జరిగిన మహిళా ఇందిరా శక్తి సంబురాల్లో మంత్రి మాట్లాడారు. అందుకున్న విజయం అందరికి పంచుద్దామనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. గత ఏడాది కంటే 202425 సంవత్సరంలో 6 వేల కోట్ల అధికంగా రుణాలు తీసుకున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టీసీకి పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలకు కమిషన్ కింద లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలు వరకు వచ్చిందని అన్నారు. 67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఐక్యంగా ఉండాలని అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కూడా నేడు 4 మహిళ సభ్యులకు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. దసరా, దీపావళి పండుగకు ప్రభుత్వం ఉచితంగా చీరల పంపిణీ కోసం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్ప నూనెతో లడ్డు తయారు చేసి పంపిణీ చేస్తే ప్రధాన మంత్రి సైతం మనకి బాత్‌లో పొగిడారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రక్కాలెన వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలని ధ్యైర్యంగా ఉండాలని అన్నారు.

# సంస్థాగత ఎన్నికలకు ప్రజలను సమాయత్తం చేయండి

**◆ జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**
**◆ దయాకర్‌ను, నాయినిని ఘనంగా సన్మానించిన ఒడితల ప్రణవ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎప్పుడెప్పుడ అని ఎదురుచూస్తున్న సంస్థాగత ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరుగనున్నాయని, సంస్థాగత ఎన్నికలలో ప్రజలను సమాయత్తం చేయాలని కరీంనగర్ జిల్లా సంస్థాగత ఇంచార్జిగా ఎన్నికై తొలిసారి కరీంనగర్‌కు వచ్చిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్‌కు వచ్చిన ఇంచార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, వరంగల్ పశ్చిమ టిపిసిసి ఉపాధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని ఇందిరాభవన్ (డిసిసి) కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహాక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కరీంనగర్ పాత జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18మాసాల ప్రజాపాలనలో సబ్బండ వర్గాల ప్రజలకోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఈరోజు నుండే వార్డు, గ్రామం, పట్టణం వరకు గడప గడపకు తీసుకెళ్లి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలని దయాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేసారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరి మనస్సులో ఎది ఉన్న అన్నింటిని వీడనాడి ఐకమత్యంగా ఉండి, సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ప్రజల కష్టసుఖాలలో

మమేకమైపోవాలని దయాకర్ సూచించారు. పార్టీ బలోపేతానికి గ్రామాల స్థాయిలో తీసుకోవల్సిన చర్యలపై అనేక సూచనలు చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ, ప్రతివ్యూహాలపై దయాకర్ నేతలకు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోని ప్రజల మన్నలను పొందుతందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేషం, వూడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, జిల్లా దళితసంఘాల మాజీ కార్యదర్శి దొంత రమేష్, దేశిని కోటి, పెద్ది కుమార్, పాతకాల అనిల్‌తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈశ్వర్ చేతికి బాణం

**◆తెలంగాణ భవన్‌లో పలువురు ఎమ్మెల్యేలతో భేటీ అయిన కేటీఆర్**
**◆ ఆ వెంటనే ప్రకటన**
**◆ టీబీజీకేఎస్ కు ఇక జోష్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి అనుబంధ సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం... బాధ్యతలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి అప్పగించారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని నిర్ణయించారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో చర్చించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని ఈ సందర్భంగా కేటీఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారని గుర్తు చేశారు....రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలను తీవ్రంగా వ్యతిరేకించింది. బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని ఆయన టీబీజీకేఎస్ నేతలకు సూచించారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణ కోసం బీజేపీతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. బొగ్గు గని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా నిలబడుతుందని స్పష్టం చేశారు. అండగాకార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా.. చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు....గత గుర్తింపు సంఘ ఎన్నికల క్రమంలో తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘానికి వెంకట్రావు,మల్లయ్యలు రాజీనామా చేయగా అప్పటినుండి ఆ పదవి కి ఇన్చార్జిగా మిరియాల రాజిరెడ్డి వ్యవహరిస్తున్నారు. అనూహ్యంగా ఆ యూనియన్ కి గౌరవ అధ్యక్షురాలుగా కొనసాగుతున్న కల్వకుంట్ల కవిత సింగరేణి జాగృతి పేరిట కొత్త కమిటీని నియమించారు. దీంతో భారత రాష్ట్ర సమితి టీబీజీకేఎస్ పై దృష్టి సారించి ఈశ్వర్ కు పదవి కట్టబెట్టారు.

# కమలాపూర్ మోడల్ స్కూల్ లో 21వ శతాబ్దపు నైపుణ్యాల పై సదస్సు

– ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ అడిగ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మోడల్ స్కూల్ నందు 21వ శతాబ్దపు నైపుణ్యాలు, అంశంపై ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ అడిగ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో సమయం కంటే విలువైనదేది లేదని, కానీ దానినే దుర్వినియోగం చేస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు సమయం విలువను గుర్తించి నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితం భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుందని తెలిపారు. అడగండి, వినండి, అనుసరించండి అనే పద్ధతుల ద్వారా విషయాలను అవగతం చేసుకోవాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం ద్వారా మంచి ఫలితాలుంటాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైన దశ అని, ఈ దశలో సరైన దిశానిర్దేశం లోపించి వారు రకరకాల ఒత్తిళ్లకు గురవుతారని తెలియజేశారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోగలిగిన వారే భావి నాయకులవుతారని తెలిపారు. అంతేకాకుండా టైం మేనేజ్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్, పాజిటివ్, నెగటివ్ దృక్పథాల గురించి వివరంగా తెలిపారు. చివరగా విలువలతో కూడిన జీవితాన్ని గడపడమే సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. అనిత, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.